# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలి**
- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాధాన్యత క్రమంలో సివిల్ పనులు చేపట్టాలి**
- **వైద్య ఆరోగ్య శాఖలో మౌళిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, వుదయం బ్యూరో ఆగస్టు 25**



జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌళిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌళిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్‌ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టాల్సిన సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం రోగుల సేవలకు అత్యవసరంగా అవసరమైన సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా వినియోగించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ పనులకు సంబంధించి సుమారు రూ. 5.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినందున వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఏరియా ఆసుపత్రులకు పరికరాల కొనుగోలుకు నిధులు**

సత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాల కోసం మొదటి దశలో రూ. 30 లక్షల చొప్పున, కల్లూరు సి.హెచ్.సి.కి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య పరికరాల ఎంపికలో ఒకే పరికరంతో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండేలా చూడాలని అన్నారు. పరికరాలకు గ్యారెంటీతో పాటు ప్రాథమిక నిర్వహణ, సర్వీసింగ్‌కు సంబంధించి హామీ ఉండేలా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కెనరా బ్యాంకు ద్వారా 10 ఆర్‌ఓ ప్లాంట్లు అందించేందుకు ముందుకు వచ్చినందున వాటిని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అవసరమైన ఇతర ఆసుపత్రులలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**కొత్త పెన్షన్లను వెంటనే పంపాలి**

ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నందున, జిల్లాలోని అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా అవసరమైన సమాచారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వెంటనే పంపించాలని సూచించారు. అర్హతల పరిశీలన, అవసరమైన ధృవీకరణ ప్రక్రియను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, ఒక్క అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం నుంచి మినహాయించ బడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఆసుపత్రుల సమస్యలను వెంటనే నివేదించాలి**

ఆసుపత్రుల్లో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత లేదా ఇతర మార్గాల ద్వారా సమస్యలు తనకు తెలిసే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయి అధికారులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.

**24 పి.హెచ్.సి.ల్లో రూ. 520.18 లక్షలతో సివిల్ పనులు**

అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులను చేపట్టేందుకు సుమారు రూ. 520.18 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను అధికారులు రూపొందించినట్లు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 2 పి.హెచ్.సిలు, ఒక యు.పి.హెచ్.సి., 7 ఏఏఎం కేంద్రాల్లో ఎన్క్వాస్ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన పనులను చేపట్టేందుకు రూ. 9.918 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పి.హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 46.57 లక్షలు, సబ్ సెంటర్లకు అవసరమైన పరికరాల కోసం రూ. 9.42 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.

197 సబ్ సెంటర్ కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులకు రూ. 2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన కనీస మౌళిక వసతులు అందుబాటులో ఉండేలా పనులను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. రాజశేఖర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ శాఖ, స్థానిక సంస్థలు, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి సీపీఎం, రైతు సంఘానికి తీరని లోటు

**సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు**

**మునగాల, ఆగస్టు 25 (వుదయం):**



కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి తన జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమానికి, రైతాంగ పోరాటాలకు అంకితమై పనిచేశారని సీపీఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. ఆయన మృతి సీపీఎం పార్టీతో పాటు రైతు సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. మంగళవారం సీపీఎం పార్టీ మునగాల మండల కమిటీ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య అధ్యక్షతన సారంపల్లి మల్లారెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంతాప సభలో బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకాలో రైతాంగ ఉద్యమాలను నిర్మిస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం సారంపల్లి మల్లారెడ్డి నిరంతరం పోరాడారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వ్యవసాయ రంగ అభివృద్ధిపై అనేక విశ్లేషణలు చేసి రైతాంగ ప్రయోజనాల కోసం కృషి చేశారని అన్నారు. భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలను నడిపి, పలు నిర్బంధాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం మండల నాయకులు బొళ్ల కృష్ణారెడ్డి, గోగిరెడ్డి మల్లారెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, సరికొండ నాగరాజు, గొల్లపూడి కనకయ్య, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సీఐటీయూ జిల్లా నాయకులు**
**మద్దాల ప్రభాకరరావు**

**మధిర, ఆగస్టు 25, వుదయం ప్రతినిధి:**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కు ఎర్రుపాలెం మండల కార్మికులు వెళ్తున్న సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూపాలకులు మారినా కార్మికుల సమస్యలు పరిష్కారం కావటం లేదని అవేదన వ్యాక్తం చేశారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు నర ఏండ్లు అయినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ చేయలేదని మండిపడ్డారు.సమస్యల పరిష్కారానికి అనేక సార్లు విన్నవించినా ప్రస్తుతం మండల,జిల్లా కేంద్రాలలో నిరసన దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంసిగ్గుచేటన్నారు.ఇప్పటికై రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ, వివిధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికుల అధ్యక్షా కార్యదర్శులు గంతల నాగేశ్వరావు, కలపాల రవీంద్రా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్లపల్లి 'వన మహోత్సవ' కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట, ఆగస్టు 25, (వుదయం ప్రతినిధి)**



అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్లపల్లి అటవీ శాఖ,ప్రజాప్రతినిధులతో పాటు పలు శాఖల అధికారులు భాగమయ్యారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యంతో మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా గ్రామ ప్రజలు, స్థానికులు ముందడుగు వేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మొక్కలు నాటి 'వన మహోత్సవ' కార్యక్రమం కు ప్రోత్సాహం కలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.నాటిన ప్రతి మొక్కను భవిష్యత్ తరాలకు ప్రాణవాయువును అందించే జీవనదాతగా భావించి, పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడుకున్నంత అపురూపంగా వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ S.లక్షి కుమారి , రామకృష్ణ ,ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రం ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ , ఎంపీవో రామ్ రెడ్డి ,ప్రమోద్ , కౌన్సెలర్ హరిబాబు, అడవి శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆమంచి బుచ్చమ్మ ఇష్ట బంతి

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 25**

నల్గొండ పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆమంచి రాజలింగం యొక్క తల్లి ఆమంచి బుచ్చమ్మ సకాల మరణంతో ఇష్ట బంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు నల్లగొండ పట్టణంలో ముఖ్య నాయకులు బండారు ప్రసాద్ పిల్లి రామరాజు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఇష్ట బంతి కార్యక్రమంలో బంధుమిత్రులకు భోజనం ఏర్పాటు జరిగినది సానుభూతి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రక్తసంబందులు బంధుమిత్రులు స్నేహితులు ఇష్ట బంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు అందించడం, రక్షణ కల్పించడం ద్వారా మనుగడ సాధించేలా చూడాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద, పాఠశాల ఆవరణల్లో, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఐఈసీ ప్రచార కార్యక్రమం

**బైక్ ర్యాలీ**

**యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లాలో Intensified IEC (IIEC) Campaignలో భాగంగా భువనగిరి పట్టణంలో HIVపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీని ప్రోగ్రామ్ ఆఫీసర్ (HIV/AIDS) డా. వంశీకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ హైదరాబాద్ రోడ్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగి అక్కడ ముగిసింది. ఈ సందర్భంగా HIV సంక్రమణ, నివారణ, HIV పరీక్షలు, చికిత్స మరియు అందుబాటులో ఉన్న HIV సంబంధిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే Self HIV Risk Assessment కోసం ఏర్పాటు చేసిన QR కోడ్ పోస్టర్లను ప్రజలకు పరిచయం చేసి, ప్రతి ఒక్కరూ QR కోడ్‌ను స్కాన్ చేసి తమకు సంబంధించిన HIV ప్రమాదాన్ని స్వయంగా అంచనా వేసుకుని అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు.

ర్యాలీ ముగింపు సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ (HIV/AIDS) డా. వంశీకృష్ణ మాట్లాడుతూ, జిల్లాలో HIV నివారణ మరియు అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో CBOలు, NGOలు మరింత చురుకుగా పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా Door-to-Door కార్యక్రమాల ద్వారా ప్రతి కుటుంబానికి HIVపై సరైన అవగాహన కల్పించి, అవసరమైన వారికి HIV పరీక్షలు మరియు ఆరోగ్య సేవలకు అనుసంధానం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో HIV Triple 95 లక్ష్యాల సాధనలో మరింత పురోగతి సాధించేందుకు అన్ని భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. HIV పరీక్షల పరిధిని పెంచడం, HIVతో జీవిస్తున్న ప్రతి వ్యక్తిని చికిత్సకు అనుసంధానం చేయడం, చికిత్సలో ఉన్న వారు వైరల్ లోడ్ నియంత్రణ సాధించేలా నిరంతర సహకారం అందించడం ద్వారా Triple 95 లక్ష్యాలను మెరుగుపరచాలని తెలిపారు. కార్యక్రమంలో DAPCU నుంచి DIC సంపతయ్య, డా. హరీష్, డా. ప్రణీషా తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, DAPCU, CBOలు, NGOs, ART, ICTC, DSRC, SSK, YRG, CSC, LWS, JHPIEGO, NYK, మహిత మరియు TB సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా స్కీడ్ స్వచ్ఛంద సంస్థ (NGO)కు చెందిన TI సిబ్బంది బైక్ ర్యాలీలో చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు.

## బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**కౌన్సిలర్లు బర్రె పూజిత, జాలిగం విఘ్నేష్**

**యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి**



ఈ నెల 30వ తేదీ ఆదివారం రోజున జరిగే భోనాల ఉత్సవాలకు సంబంధించి లైట్లు, సౌండ్ సిస్టం, ఇతర ఏర్పాట్లు చేయాలని 222,23వ వార్డు కౌన్సిలర్లు మునిసిపల్ కమిషనరు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 22వ వార్డులోని నల్ల పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి, మైసమ్మ గుడి అలాగే 23వ వార్డులోని కోట మైసమ్మ గుడి, మమ్మాయమ్మ గుడి, మారెమ్మ గుడి, పోత లింగాల గుడితో పాటు ఎల్బీ నగర్లోని పోచమ్మ దేవాలయాల వద్ద పారిశ్యుద్ధం తో పాటు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ కోరడం జరిగింది.



## గూడూరులో వన మహోత్సవం

**యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ గూడూరులో గౌరవ సర్పంచ్ శ్రీమతి బింగి అలివేలుమంగ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనైనది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు అంకార్ల శ్రీనివాస్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఎండి నజీర్, ఫీల్డ్ అసిస్టెంట్ బింగి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ట్రైబల్ మ్యూజియం అద్దం

- **పాతతరం జీవన విధానం, కళాఖండాలు ఎంతో ఆకట్టుకున్నాయి**
- **మ్యూజియం అద్భుతంగా ఉంది: రాజస్థాన్ వ్యాపారవేత్త హరీష్ భాతి**

**భద్రాచలం, 25/8/26 వుదయం ప్రతినిధి**



భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానాన్ని నేటి తరానికి పరిచయం చేసేలా అద్భుతంగా ఉందని రాజస్థాన్‌కు చెందిన వ్యాపారవేత్త హరీష్ భాతి ప్రశంసించారు. మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ కళాఖండాలు, గిరిజనుల జీవనశైలిని ప్రతిబింబించే వస్తువులు, పాతకాలపు గృహ నిర్మాణాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని హరీష్ భాతి సందర్శించారు. మ్యూజియంలోని ప్రతి విభాగాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ అక్కడ ఏర్పాటు చేసిన కళాఖండాలు, గిరిజనులు గతంలో ఉపయోగించిన వస్తువులు, వారి సంప్రదాయ జీవన విధానాన్ని ప్రతిబింబించే ఏర్పాట్లను తిలకించారు. మ్యూజియం సిబ్బంది ఆయా కళాఖండాల ప్రత్యేకతలు, గిరిజనుల జీవన విధానం, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించిన వివరాలను ఆయనకు తెలియజేశారు.

ఈ సందర్భంగా హరీష్ భాతి మాట్లాడుతూ వ్యాపార పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన తాను అక్కడి నుంచి పలు ప్రాంతాలు, ఆలయాలను సందర్శిస్తున్నానని తెలిపారు. అందులో భాగంగా భద్రాచలం చేరుకుని ముందుగా శ్రీ సీతా రామచంద్రస్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. అనంతరం భద్రాచలంలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన ప్రత్యేక మ్యూజియం ఉందని తెలుసుకుని దానిని సందర్శించేందుకు వచ్చినట్లు తెలిపారు. ట్రైబల్ మ్యూజియం ప్రవేశ ద్వారం నుంచే సందర్శకులను ఆకట్టుకునే విధంగా వివిధ కళాఖండాలతో రూపొందించిన అలంకరణలు ఏర్పాటు చేయడం ఎంతో బాగుందని ఆయన అన్నారు. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే గిరిజనుల ప్రాచీన జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను అర్థం చేసుకునే విధంగా ఏర్పాట్లు ఉండటం విశేషమని పేర్కొన్నారు. మ్యూజియం ప్రాంగణంలో నిర్మించిన పాతకాలపు గిరిజన గృహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని హరీష్ భాతి తెలిపారు. వివిధ గిరిజన తెగలకు చెందిన వారి సంస్కృతి, జీవన విధానాలకు అనుగుణంగా ఆయా గృహాలను ప్రత్యేకంగా రూపొందించడం అభినందనీయమన్నారు. అప్పటి కాలంలో గిరిజనులు నివసించిన విధానం, వారి ఇళ్ల నిర్మాణ పద్ధతి, నిత్యజీవితంలో ఉపయోగించిన వస్తువులను ప్రత్యక్షంగా చూసే అవకాశం సందర్శకులకు కల్పించడం ద్వారా పాతతరం జీవన విధానాన్ని నేటి తరానికి పరిచయం చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్‌చార్జి ప్రభాకర్‌రావు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ పథకాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

**అనంతగిరి ఆగస్టు 25 వుదయం**



మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణ రంగ కార్మికుల పరిస్థితి దౌర్భాగ్యంగా మారిందని, కార్మికుల సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని యల్క సోమయ్య గౌడ్ విమర్శించారు. ప్రమాద, సహజ మరణ పరిహారాలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కడ చేయాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అనంతగిరి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బద్దం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గుత్తికొండ వీరబాబు, కోశాధికారిగా గంగరబోయిన లింగయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కాసాని రాంబాబు, బియ్యాల శీను, ములకలపల్లి ప్రభాకర్; సహాయ కార్యదర్శులుగా పల్లె తిరుపతిరావు, వంగాల ఉపేందర్, కలకొండ బిక్షం ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా మాదాసు సంగయ్య, చల్ల కనకయ్య, కందుల ప్రకాష్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా వెంకటాచారి, మాదాసు శ్రీను, కలసాని భిక్షం, ఐతనబోయిన వెంకన్న, దాసరి పాపారావు, మండల మహిళా కన్వీనర్‌గా కందుల కృష్ణవేణి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాదాసు సంగయ్య, రవి, వెంకటేశ్వర్లు, సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు హాజరయ్యారు.



## ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

**చిలుకూరు ఆగస్టు 25: ( వుదయం )**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చిలుకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, భాగంగా చిలుకూరు నుంచి బేతవోలుకు వెళ్లే రహదారి కి రోడ్డుకు ఇరువైపులా, మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నేడు నాటే ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపదగా నిలుస్తుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి షరీఫ్ ద్దిన్ ,14వ వార్డు నెంబర్ నూక పంగు సతీష్ , ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

## ద్వారకా తిరుమల భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సౌకర్యం

**భద్రాచలం నుంచి రెండు బస్సులు ఏర్పాటు**

**భద్రాచలం 25/8/26 వుదయం ప్రతినిధి**

ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు భద్రాచలం ఆర్టీసీ డిపో శుభవార్త అందించింది. భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ద్వారకా తిరుమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి రెండు బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జంగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ద్వారకా తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని, అదే రోజు తిరిగి భద్రాచలం చేరుకునే విధంగా బస్సుల రాకపోకల సమయాలను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉదయం వేళల్లో రెండు బస్సులను భద్రాచలం నుంచి నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

**ఉదయం 5 గంటలకు మొదటి బస్సు**

మొదటి బస్సు ఉదయం 5 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు ద్వారకా తిరుమల చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు తిరిగి ప్రయాణించేందుకు వీలుగా మధ్యాహ్నం 12 గంటలకు ద్వారకా తిరుమల నుంచి బస్సు బయలుదేరి సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని చెప్పారు.

**ఉదయం 6.45 గంటలకు రెండో బస్సు**

అదేవిధంగా రెండో బస్సు ఉదయం 6.45 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి ఉదయం 11.45 గంటలకు ద్వారకా తిరుమల చేరుకుంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1.30 గంటలకు ద్వారకా తిరుమల నుంచి బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు.

**అందుబాటులో ఉండే చార్జీలు**

భక్తులు, ప్రయాణికులపై భారం పడకుండా సాధారణ చార్జీలతోనే ఈ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దలకు రూ.170, పిల్లలకు రూ.90 వరకు చార్జీ ఉంటుందని వెల్లడించారు. భక్తులు ముందుగా బస్సు సమయాలను తెలుసుకుని తమ ప్రయాణాన్ని సౌకర్యవంతంగా చేసుకోవాలని సూచించారు.

భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఆర్టీసీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ద్వారకా తిరుమల వెళ్లే భక్తులు నిర్ణయించిన సమయాలకు అనుగుణంగా బస్సులను వినియోగించుకుని స్వామివారి దర్శనం చేసుకుని సురక్షితంగా తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని డిపో మేనేజర్ జంగయ్య సూచించారు.

## తాజ్‌పూర్ గ్రామంలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి**



భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి పెద్ద చెట్లుగా ఎదిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

**అనంతగిరి ఆగస్టు 25 వుదయం**

తెలంగాణ ప్రభుత్వం వరి పంటకు అందిస్తున్న రూ.500 బోనస్ పొందేందుకు రైతులు తాము సాగు చేసిన వరి పంట రకం వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అందె సతీష్ సూచించారు.మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...రైతులు వరి విత్తనాలు కొనుగోలు చేసిన షాపులో సంబంధిత డీలర్ వద్ద తమ పంట రకం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు.

వరి విత్తనాలు సాగు చేసిన రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ప్రయోజనం అర్హులైన ప్రతి రైతుకు అందేలా నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పంట రకం వివరాలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మిరుదొడ్డి, ఆగస్టు 25, వుదయం:**

పేదోడికి భరోసా కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని సర్పంచ్ రమేష్, జిపిఓ రాణి, డీలర్ బిక్షపతి లు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో రేషన్ కార్డులు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులతో పేద ప్రజలకు రేషన్ సరుకులకే కాకుండా ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంతగానో కీలకంగా రేషన్ కార్డులు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాహిని బేగం, వార్డు సభ్యులు అమర్, సునంద, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, మార్కెట్ కమిటీ సభ్యులు పర్సయ్య అంగన్వాడీ అనురాధ, ఆశ వర్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులతో భరోసా



**మూడు పూటలా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**దౌల్తాబాద్ ఆగస్టు 25(వుదయం):**

పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ప్రజలు మూడు పూటలా తినేలా సన్నబియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. కొత్తగా రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు పీవీసీ కార్డు రూపంలో ఉండటంతోపాటు క్యూఆర్ కోడ్ వంటి డిజిటల్ సౌకర్యాలను కలిగి ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజాపంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, వేగం, జవాబుదారీతనం పెంపొందే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ తూర్పు లక్ష్మి రవి, ఉప సర్పంచ్ భూపాల్, జీపీఓ కరుణాకర్, వార్డు సభ్యులు లక్ష్మి, నాగరాజ్, పోచయ్య, వాణి, రుచిత, సత్తయ్య, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పాత తాండూర్ ఆర్ఓబి పనులను వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ ఆగస్టు 25 (వు దయం)**

మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎస్ ఐ ఆర్ పై కల్వకుర్తి నియోజకవర్గ బీ ఎల్ ఏ లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, పార్లమెంటరీ ఇంచార్జ్ రాచమల్ల సిద్దేశ్వర్, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్లమెంటరీ ఇంచార్జ్ రాచమల్ల సిద్దేశ్వర్, ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వం బీజేపీ పార్టీతో కలిసి పనిచేస్తూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో దాదాపు 65 వేల ఓట్లను మరియు రాష్ట్రవ్యాప్తంగా 73 లక్షల మంది ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందన్న సమాచారం అందుతోందని తెలియజేసారు.ఈ నేపథ్యంలో ఈ నెల 27వ తేదీన ప్రతి గ్రామపంచాయతీలో ఎన్నికల కమీషన్ నిర్వహించనున్న గ్రామసభలకు.. మన పార్టీకి చెందిన BLAలు మరియు ముఖ్య నాయకులు హాజరై అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా అకారణంగా తొలగించబడకుండా అప్రమత్తంగా ఉంటూ..ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించడం మనందరి బాధ్యత అన్నారు. ముఖ్యంగా మన BLAలు పూర్తి బాధ్యతతో గ్రామసభల్లో పాల్గొని, ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలోని ప్రతి BLA తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, సంజీవ యాదవ్, నియోజకవర్గం, మండల స్థాయి ముఖ్య నాయకులు, ఆ గ్రామాల సర్పంచులు, బి ఎల్ ఏ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఓటర్ల జాబితాపై గ్రామసభలు

*** ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 15 వరకు నిర్వహణ**

**నోటీసులు అందుకున్న ఓటర్లు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి**

**దౌల్తాబాద్ ఆగస్టు 25(వుదయం):**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 15 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఎం. కృష్ణమోహన్ తెలిపారు. ఎస్ఐఆర్-2002 వివరాలు సమర్పించని వారు, ఓటర్ మ్యాపింగ్‌లో తప్పులు ఉన్నవారు, తల్లిదండ్రులు-ఓటరు మధ్య వయస్సు వ్యత్యాసాలు ఉన్నవారు, తల్లిదండ్రుల పేర్లలో తప్పులు ఉన్నవారికి బీఎల్ఓల ద్వారా నోటీసులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఓటర్ల పేర్లు, ఇంటి పేర్లలో అక్షరదోషాలు, పేర్ల మధ్య స్పేస్‌లలో తేడాలు, రెండు ఇంటి పేర్లు ఉండి పేర్లు మారిన సందర్భాల్లోనూ సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్నవారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే గ్రామసభలకు హాజరు కావాలని సూచించారు.

**సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులు**

ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సరి చేసుకోవడంతోపాటు కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మీ సేవ, మీ సేవ నెట్ సెంటర్ లేదా ఈసీఐ నెట్ యాప్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. సెప్టెంబర్ 16, 2026వరకు దరఖాస్తులకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అక్టోబర్ 1, 2026నాటికి 18 ఏళ్లు నిండే యువతీ యువకులు కూడా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.గ్రామసభల్లో జాబితా వివరాల వెల్లడిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రాయపోల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో బీఎల్ఓల ఆధ్వర్యంలో ఓటర్ల జాబితాపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. గ్రామసభల్లో ఓటర్ల జాబితాలో నమోదైన పేర్లను చదివి వినిపించడంతోపాటు, ఎంత మందికి నోటీసులు జారీ చేశారు, ఓటర్ల



జాబితా నుంచి ఎంతమంది పేర్లను తొలగించారు తదితర వివరాలను బీఎల్ఓలు ప్రజలకు తెలియజేస్తారని పేర్కొన్నారు. ఓటర్లందరూ గ్రామసభలకు హాజరై తమ పేర్లు, వివరాలను పరిశీలించుకుని ఏవైనా తప్పులు ఉంటే గడువులోగా సరి చేసుకోవాలని తహశీల్దార్ ఎం. కృష్ణమోహన్ సూచించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి

**వనమహోత్సవంలో మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్**

**సిద్దిపేట టైమ్స్ – దౌల్తాబాద్:**

పర్యావరణ పరిరక్షణతోపాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి, గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా బాబు నాయక్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంలో మొక్కల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. వనమహోత్సవంలో మొక్కలు నాటడంతోనే కార్యక్రమం పూర్తికాదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందని పేర్కొన్నారు.వనమహోత్సవం ద్వారా పచ్చదనం పెంపొందించడం తోపాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏవో ఆర్. నరేష్, సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఈవోలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంధ్య అశోక్ ఏకగ్రీవ ఎన్నిక

**గద్వాల, ఆగస్టు 25**

**(వుదయం కరస్పాండెంట్)**

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 (ఐఎన్టీయూసీ అనుబంధం) టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గద్వాల జిల్లాకు చెందిన జేఏఓ సంధ్య అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని ఎస్ఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు .ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ గద్వాల జిల్లాలో 327 యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తూ విద్యుత్ ఉద్యోగులకు ఏ అవసరం వచ్చినా అండగా నిలిచి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. అందరి సహకారంతో



సంధ్య అశోక్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు.

నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ సంధ్య అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకులు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.కార్యక్రమంలో గద్వాల జిల్లాకు చెందిన 327 యూనియన్ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన సంధ్య అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి







**జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 25 (వుదయం బ్యూరో):**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యతని, రాబోయే తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మనం తీసుకునే ప్రతి అడుగు ముందు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, ఏవో కృష్ణయ్య, సీఐ శంకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, ఎస్సైలు రమేష్, రామ్ లాల్, ఆర్ఎస్సైలు శివాజీ, గౌస్ పాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు

**ప్రసాద్ రావును శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షుడు నాగరాజు**

**పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నా గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్.**

**గజ్వేల్, ఆగస్టు 25 : వుదయం**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో గజ్వేల్ మండల ఫోటో , వీడియో గ్రాఫర్స్



అసోసియేషన్ ముఖ్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రసాద్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటో గ్రాఫర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కప్పర ప్రసాద్ రావు సార్ ఒక గొప్ప వ్యక్తి, అద్భుతమైన వక్త అని కొనియాడారు. ఆయన అటు జర్నలిజం రంగంలో, ఇటు రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. దేశంలోని అగ్రశ్రేణి రాజకీయ నాయకులతో ఆయనకు మంచి సత్సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రసాద్ రావు సార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబొత్తుల నాగరాజు, కోశాధికారి అల్వాల యాదగిరి, సీనియర్ ఫోటోగ్రాఫర్లు చెప్యాల వెంకట్ రెడ్డి, మురారికర్ రమేష్, బాలాజీ నరేష్, ఎల్లంరాజు, బండి కిరణ్ తదితరులు పాల్గొని ప్రసాద్ రావుకు శుభాకాంక్షలు అందజేశారు.

# చిన్నమరూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా సుంకులమ్మ బోనాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ..**

**మార్మోగిన డప్పుల దరువు..**

**కిక్కిరిసిన గ్రామ పుర వీధులు**

**చిన్నంబావి మండలం 25**

**( వుదయం రిపోర్టర్ )**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమరూర్ గ్రామంలో గ్రామ దేవత శ్రీ సుంకులమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ, వేపాకులు, పూలతో



బోనాలను సుందరంగా అలంకరించారు. అనంతరం మహిళలు బోనాలను తలపై ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా సుంకులమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. డప్పుల దరువులు, వాయిద్యాలు, భక్తుల కీర్తనలు, యువత కేరింతలతో చిన్నమరూర్ పురవీధులు మార్మోగాయి. బోనాల ఊరేగింపులో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న భక్తులు సుంకులమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా గ్రామ రైతు కమిటీ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏడాది చిన్నమారు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించే సుంకులమ్మ బోనాల మహోత్సవం గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆడపడుచులు బంధుమిత్రులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు.

# మల్కాపూర్‌లోని 71 సర్వే నంబర్‌లో అక్రమ మైనింగ్‌పై సర్వే

**లోక్‌యుక్త ఫిర్యాదుతో రంగంలోకి దిగిన మైనింగ్ శాఖ అధికారులు**

**— డీజీపీస్ , డ్రోన్లతో సరిహద్దుల గుర్తింపు**

**(తాండూర్ ఆగస్టు 25 వుదయం ప్రతినిధి )**

తాండూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో గల సర్వే నంబర్ 71 లో చోటుచేసుకున్న అక్రమ మైనింగ్ తవ్వకాలపై మైనింగ్ శాఖ అధికారులు మంగళ వారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.అక్రమ మైనింగ్‌పై లోక్‌యుక్తకు అందిన ఫిర్యాదు మేరకు స్పందించిన అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మైనింగ్ భూముల్లో సరిహద్దులను పక్కాగా నిర్ధారించేందుకు



డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డీజీపీస్ ) పరిజ్ఞానంతో పాటు ఆధునిక డ్రోన్ కెమెరాల సహాయంతో డిజిటల్ సర్వే చేపట్టారు.మైనింగ్ అధికారుల వివరాల ప్రకారం... డ్రోన్లు, డీజీపీస్( డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్.) సాంకేతికత ద్వారా అక్రమంగా చేపట్టిన తవ్వకాల విస్తీర్ణాన్ని, అనుమతులకు మించి జరిగిన పరిమితులను క్షుణ్ణంగా రికార్డు చేశారు. నిబంధనలను ఉల్లంఘించి అక్రమ మైనింగ్‌కు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

ఈ తనిఖీలు మరియు సర్వే ప్రక్రియలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు సంబంధిత సర్వేయర్లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బి ఎల్ ఎ ల అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

**తాండూర్ ఆగస్టు 25 వుదయం ప్రతినిధి :-**

తాండూరులోని శ్రీ కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు ( బి ఎల్ ఎ ) సార్ ఫేజ్ II ప్రక్రియపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం తాండూరు నియోజకవర్గ సార్ ఇన్చార్జ్ కర్ణం పురుషోత్తమరావు ఆధ్వర్యంలో నిర్వహించగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా , బి ఎల్ ఎ లకు పలు కీలక సూచనలు చేశారు.

ముఖ్యాంశాలు: ఓట్ల సంరక్షణ: సార్ ఫేస్ IIలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదయ్యేలా బి ఎల్ ఏ లు బాధ్యతగా పని చేయాలని సూచించారు . అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు నోటీసులపై స్పష్టత: నియోజకవర్గంలో దాదాపు 50 వేల మంది ఓటర్లకు నోటీసులు అందాయని, వారందరూ సమగ్ర వివరణ ఇచ్చేలా బి ఎల్ ఏ లు సహాయపడాలని సూచించారు. నోటీసులపై ఎలాంటి సందేహాలున్నా వెంటనే తమను సంప్రదించవచ్చని తెలిపారు. సంక్షేమ పథకాల ప్రచారం: ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ధారా సింగ్, మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, సార్ కన్వీనర్ పురుషోత్తం రావు, నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మరియు నియోజకవర్గ బి ఎల్ ఏ లు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



**నూతన రేషన్ కార్డుల పంపిణీతోపాటు హరితహారం**

**దౌల్తాబాద్, ఆగస్టు 25 (వుదయం):**

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీతోపాటు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసి అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ సూచించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో ఏఈవో స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొడుగుపల్లిలో విస్తృతంగా వనమహోత్సవం



**చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యానికి రక్షణ**

**దౌల్తాబాద్ ఆగస్టు 25(వుదయం):**

పర్యావరణ పరిరక్షణతోపాటు జీవవైవిధ్యాన్ని కాపాడటంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయని గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అన్నారు. మంగళవారం గొడుగుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెట్ల పెంపకం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడటంతోపాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, అంగన్‌వాడీ టీచర్ నాగరాణి, వార్డు సభ్యులు మద్దెల భాగ్యలక్ష్మి, నర్సింలు, మంత్రి కర్ణాకర్, ఎస్‌టీటీఏ లింగం, దుర్గని మధుసూదన్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు 90 శాతం తప్పనిసరి

*** ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండాలి: ఎంపీడీవో అబ్జులుద్దీన్**

**దౌల్తాబాద్ ఆగస్టు 25(వుదయం):**

విద్యార్థుల హాజరు కనీసం 90 శాతానికి తగ్గకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్జులుద్దీన్ సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాలను ఎంపీడీవో అబ్జులుద్దీన్, మండల పంచాయతీ అధికారి గఫూర్ ఖాద్రి, మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థుల హాజరు 90 శాతానికి తగ్గకుండా చూడాలని, ఉపాధ్యాయులు వంద శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. పాఠశాల ప్రాంగణంలోని పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులను పరిశీలించి వాటి గురించి అధికారులతో చర్చించారు. మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస అభ్యసనా సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు ఏ పనీ పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు అరుణ వెంకటేశం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





# హైరిస్క్ గర్భవతులను వెంటనే గుర్తించాలి

**కొల్లాపూర్, ఆగస్టు 25, (వుదయం ప్రతినిధి):**

హైరిస్క్ గర్భవతులను ప్రాథమిక దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా మాతా శిశు మరణాలను నివారించాలని ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర పరిశీలకులు భాస్కర్ సూచించారు. మంగళవారం పెంట్లవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆర్మాన్ బృందం సందర్శించింది.ఈ సందర్భంగా గర్భిణులకు నాణ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత తదితర సమస్యలను ముందుగానే గుర్తించాలని సూచించారు. సమస్యలు గుర్తించిన వెంటనే గైనకాలజిస్ట్‌కు రెఫర్ చేసి అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. ప్రసవం అనంతరం తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.2025లో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏఎన్‌ఎంలకు హైరిస్క్ గర్భవతుల గుర్తింపుపై ఇచ్చిన శిక్షణ క్షేత్రస్థాయిలో ఎంతవరకు ఉపయోగపడుతుందో పరిశీలించేందుకు బృందం పర్యటించింది. ఏఎన్‌ఎంలతో సమావేశం నిర్వహించి ప్రశ్నావళి ద్వారా వివరాలను సేకరించింది. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఏపీఓ కోట్ల నిరంజన్, ఎంపీహెచ్‌ఈఓ సాయిరెడ్డి, డీడీఎం సందీప్ రావు, పర్యవేక్షకులు వెంకటమ్మ, ఏఎన్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా సమీక్షా సమావేశం

**వనపర్తి ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభివన మహోత్సవం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొందించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిమొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలోని అటవీ శాఖ పరిధిలోని ప్రకృతి వనాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు.ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమం ప్రాధాన్యతను కలెక్టర్ వివరించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లాకు నిర్దేశించిన వన మహోత్సవం 17 లక్షల మొక్కల లక్ష్యాలను సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, నాటిన మొక్కలకు నీరు అందించడంతో పాటు వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మొక్కలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని, వాతావరణ సమతుల్యత, భూగర్భ జలాల పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**నీటి కుంటల తో భూగర్భ జలాలను పెంపొందించాలి**

కలెక్టర్ వనపర్తి మండలం నాచహళ్లి గ్రామంలో రైతు విజయ్ వ్యవసాయ భూమిలో వి బి జి రామ్ జీ కింద నిర్మిస్తున్న నీటి కుంటను పరిశీలించారు. నీటి కుంట నిర్మాణం, దాని ద్వారా కలిగే ప్రయోజనాలు, నిర్మాణానికి సంబంధించిన వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకోవడం ద్వారా నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల రీచార్జ్‌కు ఫామ్ పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వర్షపు నీరు వృథాగా వెళ్లిపోకుండా వ్యవసాయ భూముల్లోనే నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతపై ప్రభావం ఉండే పరిస్థితుల్లో నీటి సంరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఫామ్ పాండ్ల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాలను రీచార్జ్ చేసుకోవచ్చని, తద్వారా పంటలకు నీటి లభ్యతను మెరుగుపరచుకోవచ్చని తెలిపారు.అక్కడే రైతు పొలంలో కలెక్టర్ మొక్కను నాటారు. రైతులు తమ పొలాల వద్ద విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. నీటి సంరక్షణ, మొక్కల పెంపకం రెండింటినీ సమన్వయంతో చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యవసాయానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో, సవాయిగూడెం సర్పంచ్ యామిని, నాచహళ్లి సర్పంచ్ అబ్దుల్లా, ఇతర అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు

**అచ్చంపేటఆగస్టు25: (వుదయం ప్రతినిధి )**



బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు కొద్ది రోజులుగా విధులకు హాజరు కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత నెల 13వ తేదీన డెత్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో అచ్చంపేట డీఎల్‌పీవో వెంకట ప్రసాద్ విచారణ చేపట్టారు. అప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికి రావడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో పంచాయతీకి సంబంధించిన పలు పనులు నిలిచిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకు నేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లేకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. డెత్ సర్టిఫికెట్ల వ్యవహారంపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో కార్యదర్శి విధులకు గైర్హాజరు కావడంపై అధికారులు స్పందించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే కార్యదర్శి గైర్హాజరుపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు వివరణ కోరగా విధులకు హాజరుఅ వుతున్నాన్నాని ఎంపీడీఓ కార్యాలయం లో ఫింఛన్ దారుల దరఖాస్తు లను ఆన్లైన్ చేయిస్తున్నానన్నారు.



# గుడిసెలు లేని రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ లక్ష్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**వెల్దండ ఆగస్టు 25 (వు దయం)**

గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో ఆయా గ్రామాలకు చెందిన గుడిసెలో నివాసం ఉంటున్న 17 మంది మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దేందుకు అన్ని పథకాల అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు రెండో విడతలో నియోజకవర్గానికి 2000 ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు గుడిసెల్లో నివసించే వారందరికీ గుర్తించి ఇందిర ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, ఎంపీడీవో సులోచన, తాసిల్దార్ కార్తీక్ కుమార్, సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, పుల్లయ్య, శ్రీను, సర్పంచులు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముక్తాల రమేష్, గన్యా నాయక్, నాయకులు పాల్గొన్నారు



# 'రైతు నేస్తం' ప్రత్యక్ష ప్రసారం, మొక్కలు నాటే కార్యక్రమం

**సిద్దిపేట/జగదేవపూర్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల రైతు వేదికలో మంగళవారం 'రైతు నేస్తం' 104వ భాగం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు ఆసక్తిగా వీక్షించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ నిపుణులు వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, నానో యూరియా వాడకం, వరికి బదులుగా పెసర సాగు, కోళ్ల వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండల వ్యవసాయ అధికారి యు.వసంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సమత, శరణ్య, క్రాంతి కుమార్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# పెంచిన పనిభారాలు తగ్గించాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి: ఆర్ శ్రీనివాసులు

**నాగర్ కర్నూల్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చల సందర్భంగా అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, పెంచిన పనిభారాలను తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని SWF డిపో గౌరవ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన అంశాల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నాగర్‌కర్నూల్ డిపోలో SWF, సీఐటీయూ ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్షను గౌరవ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 ఏళ్ల తర్వాత ప్రభుత్వ చొరవతో యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి అంగీకరించిన అంశాల అమలులో ఆలస్యం చేస్తోందని, SWF ఆందోళన వల్ల జాబ్ సెక్యూరిటీ కమిటీ నియామకం, బోర్డు మీటింగ్ జరిగినా అమలు కావడం లేదని అన్నారు. బ్రీత్ ఎనలైజర్ టెస్టును డ్యూటీ రిపోర్టుకు ముందే చేయాలని, వైద్య పరీక్షల ద్వారానే నిర్ధారించాలని, ఎంవీ యాక్ట్ 2019 సెక్షన్ 184, 124, 178, 178(2) లను ఖచ్చితంగా అమలు చేయాలని, అందుకు అనుగుణంగా ఆర్టీసీ కాండక్ట్ రెగ్యులేషన్1963 లోని 28 vi(a) ను సవరించాలని డిమాండ్ చేశామని, ఆధారాలను కమిటీకి అందించామని తెలిపారు. గైడ్ లైన్స్ విడుదలకు కమిటీ ఏర్పాటు చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని, డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలయ్య, నందీశ్వర్, వెంకటేశ్వర్లు, లింగయ్య, అర్జున్, ఎ వెంకట వర్ధనమ్మ, ఏడీసీ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (ఆగస్టు 25)**



మిలాద్‌ఉన్‌నబీ ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజును పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన పండుగ. ఇది కేవలం ఒక మతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు. ప్రేమ, కరుణ, శాంతి, సోదరభావం వంటి మహోన్నత మానవీయ విలువలను చాటిచెప్పే పర్వదినం. సమాజంలో ప్రతి ఒక్కరూ కలసిమెలసి జీవించాలనే సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుంది.

ఒకరినొకరు కౌగిలించుకుని చెప్పుకునే శుభాకాంక్షలు మతాలకు అతీతంగా మనస్సులను కలుపుతాయి.

**ఏ భేదభావం లేకుండా..**

ఈ పవిత్రమైన రోజున ప్రవక్త బోధించిన ధర్మం, పేదలకు సహాయం చేయడం అనే సూత్రాలను అమలు చేస్తారు. ఊరేగింపు మార్గాల్లో హిందూ, ముస్లిం ఐక్యతకై ఆప్యాయంగా ఏర్పాటు చేసే మంచినీళ్ల పందిళ్లు, పండ్లు, ప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు మన గంగాజమునా తెహజీబ్ ప్రతిబింబిస్తాయి. కష్టాల్లో ఉన్న పొరుగువారిని ఆదుకోవడంలో ఏ భేదభావం చూపకూడదనే సందేశం ఈ వేడుకల ద్వారా వ్యక్తమవుతుంది. మరింత బలంగా హిందూముస్లింల స్నేహంమారుతున్న కాలంలో సమాజంలో ఐక్యత, శాంతి అత్యంత అవసరం. మిలాద్‌ఉన్‌నబీ వంటి వేడుకలు పరస్పరం అర్థం చేసుకోవడానికి, ఒకరి సంస్కృతిని మరొకరు గౌరవించుకోవడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తాయి. పండగ రోజుల్లో పంచుకునే చిరునవ్వులు, స్వీట్లు కేవలం నోటిని మాత్రమే కాకుండా, మానవత్వపు సంబంధాలను కూడా తీపిగా మారుస్తాయి. మన దేశపు విభిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టడంలో ఇటువంటి మత సామరస్య ఘట్టాలు కీలక పాత్ర పోషిస్తాయి. హిందూముస్లింల మధ్య స్నేహం, ప్రేమ, నమ్మకం మరింత బలపడాలని, మిలాద్ ఉన్‌నబీ ఇచ్చే శాంతి, కరుణ సందేశం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆశిద్దాం.

# నేత్రదానం చేయండి చిరంజీవిగా జీవించండి : డీఎంహెచ్‌వో డాక్టర్. కే. కృష్ణ

**బిజినపల్లి, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



నేత్రదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఒకరి నేత్రదానంతో ఇద్దరికీ చూపు వస్తుందని, నేత్రదానం చేయడం ద్వారా చిరంజీవిగా జీవించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె. కృష్ణ తెలిపారు.ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 41వ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, నేత్రదానం గురించి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి దాని ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ తెలియజేయడమే ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

బిజినపల్లి మండలం పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన 41వ నేత్రదాన పక్షోత్సవాల అవగాహన ర్యాలీని డీఎంహెచ్‌వో డాక్టర్. కే. కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం నేత్రదానాన్ని ఒక సంప్రదాయంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కంటిలోని పారదర్శక పొర అయిన కార్నియా ఇన్ఫెక్షన్లు, దెబ్బలు, రసాయనాలు పడటం, పోషక విలువలు లోపించడం వల్ల స్వచ్ఛత కోల్పోయి అంధత్వానికి దారితీస్తుందని, అలాంటి వారికి నేత్రదానం ద్వారా చూపు ప్రసాదించవచ్చని వివరించారు.వ్యక్తి మరణించిన 6 గంటల లోపే నేత్రదానం చేయాలని, మత, కుల, స్త్రీ, పురుష భేదం లేకుండా ఎవరైనా చేయవచ్చని తెలిపారు. మరణించిన తర్వాత తల కింద తలగడ ఉంచి, రెండు కళ్లపై తడిపిన దూది ఉంచి, గదిలో ఏసీ లేదా కూలర్ ఆన్ చేసి ఫ్యాన్ ఆపాలని సూచించారు.

నేత్రదానం చేయదలచిన వారు దగ్గరలోని ఆరోగ్య సిబ్బందిని లేదా ఆఫ్తాల్మిక్ అధికారులు దత్తాత్రేయ రావు 7981069034, కొట్ర బాలాజీ 9440876556, భావండ్ల వెంకటేష్ 9440847599 నంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్. భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, డిప్యూటీ సర్పంచ్ గోవింద్ శ్రీనివాసులు, జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి, ప్రధానోపాధ్యాయులు మొయినుద్దీన్, సాయి శంకర్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్లు దత్తాత్రేయ రావు, కొట్ర బాలాజీ, సూపర్ వైజర్లు బాదం రాజేశ్వర్, సుజాత, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్‌ఎంలు సరస్వతి, మల్లికా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే పారదర్శకంగాచేయాలి



**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట, ఆగస్టు 25 (వుదయం బ్యూరో)**

జిల్లాలో చేపడుతున్న భూముల పునఃసర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పగడ్బందీగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలోని ప్రభుత్వ భూముల రీసర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధునిక పద్ధతులతో భూముల సరిహద్దులు, విస్తీర్ణాన్ని పక్కాగా కొలిచి పాత రికార్డులతో సరిపోల్చాలని స్పష్టం చేశారు. ప్రతి లైసెన్స్‌డ్ సర్వేయర్ తమకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, నాణ్యతతో పాటు వేగాన్ని పాటించాలని సూచించారు. సర్వే పురోగతిపై అధికారులు క్రమం తప్పకుండా నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు (ఏడీ) సుదర్శన్, మండల సర్వే అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో మొక్కలకు 'త్వరిత స్పందన సంకేతం'

**జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం**

**గజ్వేల్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం హరితహారం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటిన మొక్కలకు 'త్వరిత స్పందన సంకేతం' (క్యూఆర్ కోడ్) అమర్చడం విశేషం. ఈ సంకేతం ద్వారా మొక్క సమాచారం డిజిటల్ రూపంలో అందుబాటులోకి వస్తుందని, ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులలో సాంకేతిక అవగాహన పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల ఆచార్యులు (ప్రిన్సిపాల్) అనితా అబ్రహాం మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై నాటిన మొక్కలను సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ పి. సౌజన్య, డాక్టర్ కె. సరోజల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ఆచార్యులు డాక్టర్ జె. ఉమారాణి, సమన్వయకర్త లక్ష్మి, అధ్యాపక బృందం, స్వచ్ఛంద సేవకులు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.

# శిశుగృహాలను తనిఖీ చేసిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

**సిద్దిపేట, ఆగస్టు 25 (వుదయం బ్యూరో)**



తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు శ్రీ జి. సుదర్శన్ గారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి కె. సౌజన్య మంగళవారం సాయంత్రం సిద్దిపేటలోని బాలసదనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీమతి కె. సౌజన్య పిల్లలతో మాట్లాడి వారి బాగోగులను, చదువు మరియు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సిద్దిపేట కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అనంతరం శిశుగృహాన్ని సందర్శించి గదులు, పరిసరాలు మరియు పిల్లలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా అనే విషయాన్ని హాజరు పట్టికను పరిశీలించి తెలుసుకున్నారు. అలాగే బాలసదనంలో భోజన నాణ్యత, వంటగది పరిసరాలు మరియు నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణంతో పాటు నాణ్యమైన భోజనం, అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలసదనం సిబ్బంది మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయాలతో అశోక్ మృతి

**గద్వాల ఆగస్టు 25 (వుదయం కరస్పాండెంట్)**



అనంతపురం గ్రామ శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గుంటూరు జిల్లాకు చెందిన అశోక్ (45) కొన్నేళ్లుగా అనంతపురంలో ఉంటూ ఇళ్ల నిర్మాణ పనుల్లో అరలు నిర్మిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే.. తాజాగా ఆయన మృతదేహం గాయాలతో కనిపించడంతో అసలేం జరిగిందన్నది మిస్టరీగా మారింది.

**ఒంటిపై గాయాలు.. పలు అనుమానాలు**

అశోక్ మృతదేహంపై గాయాలు ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమా చారం అందించారు. దీంతో గద్వాల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదమా.. మరేదైనా కారణమా? 'అశోక్ మృతి వెనుక కారణాలపై ప్రస్తుతం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒంటిపై గాయాలు ఉండటంతో ఘటన సాధారణ ప్రమాదమా.. లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యే అంశాలపై మృతికి గల అసలు కారణం తేలనుంది.

# ప్రాథమిక పాఠశాల వాతావరణం భేష్





**విద్యార్థులకు స్వయంగా అన్నం వడ్డించిన కలెక్టర్ కె. హైమావతి**

**చిన్నగుండవెల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన**

**ప్రధానోపాధ్యాయుడికి సూచన**

**సిద్దిపేట, ఆగస్టు 25 (వుదయం బ్యూరో)**

పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం వంటి పునాది నైపుణ్యాలను పక్కాగా నేర్పించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను (MPPS) కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల వాతావరణం, మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే అన్నం, వంకాయఆలుగడ్డ కూర, పప్పుచారులను తనిఖీ చేసిన కలెక్టర్, వంటల నాణ్యత బాగుండటంతో నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, స్వయంగా వారికే పళ్ళెంలో అన్నం, కూరలు వడ్డించారు. విద్యార్థులు భోజనం చేసేటప్పుడు ఉపాధ్యాయులు దగ్గరుండి సహాయం అందించాలని ఆదేశించారు.పాఠశాల ప్రాంగణం, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పాఠశాలను ఇలాగే అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రధానోపాధ్యాయుడిని కొనియాడారు. అనంతరం ప్లే స్కూల్ తరగతి గదిని సందర్శించి విద్యార్థుల ఆట వస్తువులు, బోధనా సామాగ్రిని పరిశీలించారు. చిన్న పిల్లలు పడిపోకుండా, గొడవ పడకుండా జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, ఆటల ద్వారా సులువుగా నేర్చుకునేలా చూడాలని ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు.

# తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

- **ఉచిత పోటీ పరీక్షల శిక్షణకు**
- **బిఎంఆర్ ఫౌండేషన్ శ్రీకారం!**
- **ఎమ్మెల్యే శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ**
- **ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్స్, రైల్వే అభ్యర్థులకు ఉచిత శిక్షణ**

***తాండూర్,**

**(ఆగస్టు 25 వుదయం ప్రతినిధి):**

తాండూరు* నియోజకవర్గంలోని యువతకు అండగా నిలుస్తూ, వారి ఉద్యోగ సాధన కలలను నిజం చేసేందుకు బిఎంఆర్ ఫౌండేషన్ మరో గొప్ప సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ ప్రకటించింది. తాండూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఉచిత శిక్షణ తరగతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను తాండూర్ శాసనసభ్యులు శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి గారు శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ... "యువతే సమాజానికి వెన్నుముక. సరైన దిశానిర్దేశం, నాణ్యమైన శిక్షణ ఉంటే మన తాండూర్ ప్రాంత యువత ఏ పోటీ పరీక్షలోనైనా సత్తా చాటగలరు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ప్రతిభావంతుడైన నిరుద్యోగి కూడా ఉపాధికి దూరం కాకూడదనే లక్ష్యంతోనే బిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నాం" అని అన్నారు.

**శిక్షణ ప్రత్యేకతలు:**

శిక్షణ ఇచ్చే పరీక్షలు: ఎస్ఐ (SI), కానిస్టేబుల్, గ్రూప్స్ (Groups 1, 2, 3, 4), రైల్వే (RRB) తదితర పోటీ పరీక్షలు.

బోధన: అనుభవజ్ఞులైన సబ్జెక్ట్ నిపుణులచే నాణ్యమైన శిక్షణ తరగతులు.

స్టడీ మెటీరియల్: అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ మరియు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ మోడల్ ఎగ్జామ్స్ నిర్వహణ.

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా ప్రిపేర్ అవుతున్న తాండూర్ నియోజకవర్గ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే తాండూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరారు.





## మోతే మండలంలో హత్యకు గురైన దంపతుల కుటుంబానికి ప్రభుత్వ అండ

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ**

**కోదాడ మోతె ఆగస్టు 25(వుదయం)**

మోతే మండలం బిక్యా తండాకు చెందిన దంపతులు నాగులు, బుజా ఇటీవల దారుణ హత్యకు గురైన నేపథ్యంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ భరోసా కల్పించారు.మంగళవారం బిక్యా తండాలోని బాధితుల ఇంటికి వెళ్లిన కలెక్టర్, ఎస్పీ వారి కుమార్తెలు జ్యోతి, సంధ్యలను పరామర్శించి ఓదార్చారు. అట్రాసిటీ కేసు కింద అందాల్సిన ఆర్థిక సహాయంలో మొదటి విడతగా 50 శాతం, రూ.4.20 లక్షలను బాధితుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఘటన అత్యంత బాధాకరమన్నారు. కేసులో ప్రతి ఆధారాన్ని పోలీసులు నిశితంగా సేకరిస్తున్నారని, త్వరగా చార్జ్‌షీట్ సిద్ధం చేసి కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎస్పీ నరసింహ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీ పడేది లేదన్నారు. హత్య జరిగిన 24 గంటలు గడవకముందే నిందితులను గుర్తించి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. కేసును లోతుగా, పారదర్శకంగా దర్యాప్తు చేసేందుకు డీఎస్పీ స్థాయి అధికారిని విచారణ అధికారిగా నియమించినట్లు చెప్పారు. నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకుని అన్ని కోణాల్లో విచారించి పక్కా ఆధారాలను సేకరిస్తామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా స్పెషల్ అడ్వకేట్‌ను నియమించామని, కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు పంపించి త్వరితగతిన విచారణ పూర్తయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వేణు మాధవ్, తహసీల్దార్ వెంకన్న, సీఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసే వారిని ప్రోత్సహించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభం

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

నేత్రాలను దానం చేసే వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేత్రదానం ఒక మహత్తరమైన సామాజిక సేవ అని, ఒక వ్యక్తి మరణానంతరం దానం చేసే నేత్రాలు ఇద్దరు అంధులకు వెలుగును ప్రసాదించే అవకాశం ఉందని తెలిపారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పుట్టిన శిశువు నుండి అన్ని వయస్సుల వారికి నేత్ర రుగ్మతలను గుర్తించి, తగిన చికిత్స అందించి వారికి మంచి చూపుతో ఆరోగ్యకరమైన జీవితం అందించాలన్నారు.

ప్రజలు నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించుకొని, తమ కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. స్కూల్స్, కాలేజీ విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించాలని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ల నిర్వహణ కొరకు 90 రోజులలో ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. మెడికల్ కళాశాలలో లైబ్రరీ నిర్వహణకు సంబంధించి 30 లక్షల నిధులను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం కలిగిన మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెండెం వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. "నేత్రదానం చేయండి – మరొకరికి చూపును ప్రసాదించండి" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రవణ్ కుమార్, కంటి వైద్యులు డా. ఎస్. రమేష్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. వెంకట రమణ, ప్రోగ్రాం అధికారి డా. జి. చంద్రశేఖర్, డా. నాజియా తబస్సుం, డా. శ్రీశైలం, డా. వాసవి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.




## సీఎంకి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టవా

**యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టవా అని గ్రామపంచాయతీ తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పైల గణపతి రెడ్డి జిల్లా యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి పాండులు అన్నారు ఈ రోజున సిఐటియు ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిన్న ఈరోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా ఈరోజు న కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్ణయించి డిపిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్



యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొట్ట యాదమ్మ నకరికంటి రాము నాయకులు కూరెళ్ళ కిష్టయ్య నోముల స్వామి రమేష్ బాబు ఉపేందర్ పాపయ్య జ్ఞానేశ్వరి శీను శోభ లక్ష్మీ నరసింహ సువర్ణ వాణి మైసమ్మ ఈశ్వరమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**ఎస్సై జి. ఉదయ్ కిరణ్**

**జన్నారం,ఆగస్ట్ 25 (వుదయం విలేఖరి)**

తెలంగాణ ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టుల భర్తీ చేపట్టిన నేపథ్యంలో మారుమూల యువతకు రామగుండం కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జన్నారం ఎస్సై జి.ఉదయ్ కిరణ్ తెలిపారు.ఇందనపల్లి పంచాయతీ పరిధిలోని నాయకపు గూడెం గ్రామంలో యువతీ యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గ్రామీణ యువతలో ప్రతిభ ఉన్నా మార్గదర్శకత్వం లేక వెనుకబడుతున్నారని, పోలీస్ శాఖ ఇస్తున్న ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్హతలు, ఎంపిక విధానం, రాత పరీక్ష, ఫిజికల్ టెస్ట్ పై అవగాహన పెంచుకుని క్రమశిక్షణతో సిద్ధం కావాలని అన్నారు.ఆసక్తి ఉన్నవారు సమీప పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు తీసుకుని అధికారులకు అందజేయాలని కోరారు.

## భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

**రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 25:**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ, పునరావాసం, కాలువల నిర్మాణం, అటవీశాఖ అనుమతుల ప్రక్రియలను వేగవంతం చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధ కార్యాలయం నుంచి నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, పునరావాస కమిషనర్ శివకుమార్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, భూసేకరణ, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా భూసేకరణ, పునరావాసం, పునరావాస పునరుద్ధరణ, అటవీ అనుమతులు, భూ యజమానులకు పరిహారం చెల్లింపు కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.6 వేల కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా రెవెన్యూ శాఖ అధికారులతో




సమన్వయంగా పనిచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ల వద్ద పీడీ ఖాతాల్లో ఉన్న నిధులను వెంటనే భూ యజమానులకు చెల్లించాలని తెలిపారు. అవార్డు ప్రక్రియలు, పరిపాలన అనుమతులు, క్షేత్రస్థాయి పరిశీలనలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం అందించడంతో పాటు ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, భూసేకరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**దండేపల్లి ఆగస్టు 25 (వుదయం విలేకరి)**

లయన్స్ క్లబ్ దండేపల్లి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిరేవులో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో విజయం సాధించడం కోసం విద్యా సామాగ్రి అందచేశారు ఈ సందర్భంగా లయన్ సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షలో విజయం సాధించి ఉపకార వేతనానికి ఎంపికై పాఠశాలకు,విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా



యులు మల్లూరి శ్రీనివాస్,జోన్ చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్,అధ్యక్షులు కొండురామన్న, అన్నం సత్యనారాయణ,దర్శనాల గంగారాం, అలిశెట్టి లక్ష్మణ్, బోడ నర్సింగ్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీలో మిగిలిన సీట్లకు నడక ద్వారా ప్రవేశాలు

**సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ.. కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు**

**భద్రాచలం/బూర్గంపాడు, 25/8/26 వుదయం ప్రతినిధి**

భద్రాచలం కృష్ణసాగర్‌లోని ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీలో ఆగస్టు సెషన్‌కు సంబంధించి ఎన్‌సీవీటీ విధానంలో నిర్వహిస్తున్న వివిధ ఐటీఐ, ఏటీసీ కోర్సుల్లో మొదటి, రెండో విడత ప్రవేశాల అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి నడక ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు కృష్ణసాగర్ ప్రభుత్వ ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు అధికారిక వెబ్‌సైట్‌లో నిజమైన ధ్రువపత్రాల ఆధారంగా అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ హాజరయ్యే అభ్యర్థుల్లో మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీ భద్రాచలం కృష్ణసాగర్‌లో నడక ద్వారా ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 29వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశాలకు హాజరయ్యే అభ్యర్థులు ఎస్ఎస్‌సీ లాంగ్ మెమో, కుల ధ్రువపత్రం, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోనఫైడ్ ధ్రువపత్రాలు, ఐటీఐ ధ్రువపత్రాలు, బదిలీ ధ్రువపత్రం, ఇతర సంబంధిత ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. ఇంతకుముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోని అర్హులైన అభ్యర్థులు కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

కృష్ణసాగర్ ప్రభుత్వ ఆర్ఐటీఐ, ఏటీసీలో ప్రస్తుతం మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ కోర్సులో ఒక సంవత్సరం వ్యవధికి 39 సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో రెండు సంవత్సరాల వ్యవధికి 9 సీట్లు, అడ్వాన్స్‌డ్ సి.ఎన్.సి. మెషినింగ్ టెక్నీషియన్ కోర్సులో రెండు సంవత్సరాల వ్యవధికి 17 సీట్లు, బేసిక్ డిజైనర్ వర్చువల్ వెరిఫయర్ కోర్సులో రెండు సంవత్సరాల వ్యవధికి 21 సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ కోర్సులో ఒక సంవత్సరం వ్యవధికి 35 సీట్లు, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్సులో ఒక సంవత్సరం వ్యవధికి 15 సీట్లు, ఎలక్ట్రిషియన్ కోర్సులో రెండు సంవత్సరాల వ్యవధికి 9 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం 145 ఖాళీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకుని కౌన్సెలింగ్‌కు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు కోరారు.

## ఆపదలో ఉన్న విద్యార్థికి 'సమాచారం' గ్రూప్ అండ

- ఉన్నత విద్యకు రూ.25 వేల ఆర్థిక చేయూత
- 'చిన్నారి చేయూత'తో అఖిల్ చదువుకు బాసట

**భద్రాచలం,25/8/26 వుదయం ప్రతినిధి**

ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితిలో ఉన్న ఓ విద్యార్థికి సమాచారం వాట్సాప్ గ్రూప్ సభ్యులు అండగా నిలిచారు. చదువుకోవాలనే పట్టుదల ఉన్నప్పటికీ ఫీజు చెల్లించేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమయానికి స్పందించి సహాయం అందించడం పలువురి ప్రశంసలు అందుకుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఆర్. అఖిల్ అనే విద్యార్థికి ఇబ్రహీంపట్నంలోని సెయింట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో సీటు లభించింది. ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలనే ఆశయంతో ఉన్న అఖిల్‌కు కళాశాలలో సీటు లభించడం కుటుంబ సభ్యుల్లో ఆనందం కలిగించింది. అయితే కళాశాల ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి కుటుంబానికి ఆర్థిక భారంగా మారింది. అఖిల్ చదువుకు ఏడాదికి సుమారు రూ.50 వేల కళాశాల ఫీజు చెల్లించాల్సి



ఉంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో ఆ మొత్తాన్ని సమకూర్చడం కష్టంగా మారింది. మరోవైపు కళాశాల యాజమాన్యం నిర్ణయించిన గడువులోగా ఫీజు చెల్లించాలని సూచించడంతో విద్యార్థి కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. ఉన్నత చదువుకు వచ్చిన అవకాశం కేవలం ఆర్థిక ఇబ్బందుల కారణంగా చేజారిపోతుందేమోనన్న ఆవేదన కుటుంబ సభ్యుల్లో నెలకొంది. ఈ విషయం సమాచారం వాట్సాప్ గ్రూప్ సభ్యుల దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించారు. విద్యార్థి పరిస్థితిని తెలుసుకున్న గ్రూప్ సభ్యులు అఖిల్ చదువుకు సహాయం అందించాలని నిర్ణయించారు. సమాచారం గ్రూప్ నిర్వాహకుడు విజ్జిగిరి రాజా కిరణ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్న 'చిన్నారి చేయూత' కార్యక్రమం ద్వారా మంగళవారం విద్యార్థికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## సిర్పూర్ (టి)లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**రైలు నుంచి పడి మృతి చెందినట్లు అనుమానం**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 25:**

సిర్పూర్ (టి) రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన చోటుచేసుకుంది. సోమవారం ఉదయం 6.30 గంటలకు ముందు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి, మంచిర్యాల నుంచి బల్లార్షా వైపు వెళ్తున్న ఏదో గుర్తుతెలియని రైలు బండిలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయమై మృతి చెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. మృతుడు బూడిద రంగు బ్లాక్ కలర్ టీ-షర్ట్ ధరించి ఉండగా, దానిపై "South Central Railway" అని రాసి ఉంది. లోపల రెండు షర్ట్లు, బూడిద రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి జేబులో కొన్ని చిత్తు కాగితాలు లభ్యమైనట్లు సమాచారం. మృతుడి బంధువుల వివరాలు తెలియకపోవడంతో, గుర్తింపు కోసం మృతదేహాన్ని సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచారు. ఈ ఘటనపై రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే. సురేష్ గౌడ్ దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9948481902, 8712658596 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, ఆగస్టు 25(వుదయం ప్రతినిధి):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం నేరడిగొండ మండలం వాగ్దారి గ్రామ సమీపంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్–2047' లక్ష్య సాధనలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. "మొక్కలు నాటుదాం–పర్యావరణాన్ని కాపాడుదాం–పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. వన మహోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు.

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని నిరంతరం సంరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో అటవీ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ బుస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో పచ్చదనం పరిమళం

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

భద్రాచలంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రీన్ భద్రాద్రి బృందాన్ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా మిస్ నిషా ఎస్ఎన్, ఐఎఫ్ఎస్ హాజరై అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాచలం అటవీశాఖ రేంజ్ అధికారి జస్వంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ డీఎస్పీ, సీఐ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, ఎక్సైజ్ శాఖ సీఐతో పాటు గ్రీన్ భద్రాద్రి బృందం సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు.



## రూపా రెడ్డి హత్యను ఖండించిన ట్రస్మా

**యాదాద్రి భువనగిరి, వుదయం ప్రతినిధి**

ఇటీవల మల్లేపల్లి లోని నాగార్జున హై స్కూల్ కరస్పాండెంట్ రూపా రెడ్డి గారిని దారుణంగా హత్య చేశారని ట్రస్మ జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం గౌడ్ అన్నారు . మంగళవారం స్థానిక కాకతీయ హైస్కూల్లో జిల్లా ట్రస్మ కార్యవర్గ సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాలకుర్ల వెంకటేశం, దాసరి శ్రీరాములు మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాలను గంజాయి లాంటి వాటిని నిషేధించాలని, వీటితో పట్టుబడ్డ వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. పాఠశాల స్థాయి విద్యార్థులు కూడా ఇలాంటి వ్యసనాలకు అలవాటు పడడం దారుణమైన విషను విషయమని సమాజంలో తల్లిదండ్రులు పిల్లలను గమనించాలని ఈ సందర్భంగా అన్నారు. సమావేశంలో ఇటీవల పోచంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎన్నికైన జిల్లాట్రస్మ కోశాధికారి వంగూరి పాండు నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, సత్యనారాయణ, మరుగు మధు, మరియన్న ,గౌరవ అధ్యక్షులు గాదే సోమిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, తుంగతుర్తి రంగారావు, దుర్గాప్రసాద్ చిన్నప్ప , మంగళపల్లి నరేందర్,కాసుల వెంకటేశం,పోచంపల్లి చారి, సయ్యద్, విజయలక్ష్మి , రఘు అఖిల, సంతోషి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఘన నివాళి

**దమ్మపేట ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆగస్టు 25 మంగళవారం నాడు సిపిఎం పార్టీ దమ్మపేట మండల కార్యాలయం సుందరయ్య భవ్ననంలో. పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మి నారాయణ అధ్యక్ష తన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు అమర జీవి కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంతాప సభ జరిగింది . మొట్ట మొదట మల్లారెడ్డి చిత్రపటానికి సీనియర్ నాయకులు యండ్రాతి అప్పారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత జరిగిన సంతాప సభలో సిపిఎం పార్టీ దమ్మపేట మండల కార్యదర్శి మోరంపూడిశ్రీనివాసరావు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. పిట్టల అర్జున్ రావు మాట్లాడుతూ. సారంపల్లి మల్లారెడ్డి పార్టీ కి రైతు ఉద్యమాలు కు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లా సిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. బుడితి చిరంజీవి నాయుడు. దమ్మపేట మండల రైతు సంఘం అధ్యక్షులు మోరంపూడి రామ మోహనరావు. దమ్మపేట మండల సిఐటియు కన్వీనర్ మురహరి రఘు. అశ్వారావుపేట పార్టీ మండల కమిటీ సభ్యులు. కుంజా మురళి. దమ్మపేట సభ్యులు పెనుబల్లి వెంకటేశ్వరరావు. పెనుబల్లి లక్ష్మి పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం

- ఎస్ఐఆర్ నోటీసులు వచ్చిన వారు ఆందోళన చెందొద్దు
- తహసీల్దార్ కమలాకర్

**అనంతగిరి ఆగస్టు 25 వుదయం**



ఓటరు జాబితాలో వివరాలు మ్యాపింగ్ కాని,చిన్న చిన్న సవరణలకు ఉన్న ఓటర్లకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేస్తున్నామని అనంతగిరి తహసీల్దార్ కమలాకర్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే నిర్వహించామని, సర్వేలో అన్ మ్యాపింగ్ 155, అనామలీస్ ఉన్న 5823 ఓటర్లను గుర్తించి నోటీసులు ఇస్తున్నామన్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.నోటీసు అందుకున్న వారు తమ బీఎల్ఓ ఎదుట విచారణకు హాజరై తమ ఎలక్షన్ కమీషన్ వారు చూసించిన 12 ధ్రువ పత్రాలను చూపించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడతామని,దీనికోసం ప్రతి గ్రామాల్లో ఈనెల 27న ప్రత్యేక సభలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామసభల్లో అర్హులైన 18 సంవత్సరాల పైబడిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని ఆయన అన్నారు.

## పీడీఎస్ యూ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



**నల్గొండ జిల్లా, వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 28**

నల్గొండ పట్టణ కేంద్రంలో సెప్టెంబర్ 1, 2 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పీడీఎస్ యూ నల్లగొండ నగర కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా నల్లగొండ నగర కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని పీడీఎస్ యూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు పోలె పవన్, పట్టణ కార్యదర్శి ఐ. లోకేష్ లు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు జార్జి రెడ్డి సహచరుడు , మాజీ పీడీఎస్ యూ నాయకులు బి. ప్రదీప్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, అవినా, సాధినేని వెంకటేశ్వర్ రావు, జీడీ సారయ్య తదితరులు హాజరై వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ రెండు రోజుల శిక్షణ తరగతులకు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థులు, యువత, పీడీఎస్ యూ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని PDSU నల్లగొండ నగర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్ యూ నల్లగొండ నగర నాయకులు ఎం. మహేష్, జీ. ప్రవీణ్, ఆర్. వెంకటేష్, రాజు, ప్రభాస్, మోజెష్,ప్రణీత్ కుమార్, హర్ష, సురేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌లు

**ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రైతులకు కృషి సన్మాన పురస్కారాలు**

**సత్తుపల్లిఆగస్టు 25 ( వుదయం ప్రతినిధి)**

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 9వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి, ప్రస్తుతం 10వ తరగతిలో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ప్రతి విద్యార్థికి రూ.3,000 చొప్పున స్కాలర్‌షిప్‌ను బయోస్టాడ్ట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు, శ్రీ అరుణోదయ ఎంటర్‌ప్రైజెస్ పురుగుమందుల షాప్ నిర్వాహకులు పాలా రామోహన్ రెడ్డి బండి అనిల్ రెడ్డి సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో బయోస్టాడ్ట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి ఆర్.ఎం. వేణుగోపాల్ రెడ్డి , ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, గ్రామ సర్పంచ్, శ్రీ అరుణోదయ ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు పాలా రామోహన్ రెడ్డి బండి అనిల్ రెడ్డి ,



పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా మర్లపాడు గ్రామం, వేంసూరు మండలంలో గత పది సంవత్సరాలుగా బయోస్టాడ్ట్ సంస్థకు చెందిన బయోజైమ్ గ్రాన్యూల్స్‌ను క్రమం తప్పకుండా వినియోగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న రైతులను గుర్తించారు. వారిలో ఐదుగురు రైతులను ఎంపిక చేసి "కృషి సన్మాన పురస్కారం" ద్వారా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా బయోజైమ్ గ్రాన్యూల్స్‌ను వినియోగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న రైతుల అనుభవాలను అభినందించారు. రైతులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల రైతులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## సూర్యాపేట మీదుగానే బుల్లెట్ ట్రైన్ రావాలి



**ట్యాంక్ బండ్ వద్ద లక్ష గొంతుకల పోలికేకలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నేత, జేఏసీ నాయకులు**

**సూర్యాపేట జిల్లా, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

శంషాబాద్ నుండి చెన్నై వరకు వయా సూర్యాపేట మీదుగా ముందుగా ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ లో కుట్రపూరితంగా జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన లక్ష గొంతుకల పోలికేక కార్యక్రమం సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జీడీ భిక్షం ఆధ్వర్యంలో నిర్వహించగా, జేఏసీ నాయకులు, మీడియా మిత్రులు, వాకర్స్, సూర్యాపేట అన్ని రంగాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడీ భిక్షం మాట్లాడుతూ... బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేందుకు జరుగుతున్న ఉద్యమంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. సూర్యాపేట ప్రజల చిరకాల వాంఛ అయిన బుల్లెట్ ట్రైన్ ను సాధించి తీరుతామన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్నా రాష్ట్రంలోని జిల్లాలలో సూర్యాపేట జిల్లాకు మాత్రమే రైలు సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే సౌకర్యం లేకపోవడంతో ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు బుల్లెట్ ట్రైన్లలో ఒకదాన్ని సూర్యాపేట జాతీయ రహదారికి సమాంతరంగా శంషాబాద్ నుంచి చెన్నై వరకు మొదట అలైన్మెంట్ కేటాయించారనీ, తర్వాత దాన్ని కుట్రపూరితంగా జనాభా లేని, అవసరం లేని ప్రాంతాలకు మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకొని ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. అలైన్ మెంట్ మార్చకుంటే ప్రజల ఆగ్రహ జ్వాలలకు గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ధర్మజన్, శ్రీనివాస్ గుప్తా, రాముబాబు, మహేష్, రమణాచారి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మహారాష్ట్రకు చెందిన కార్మికుడు మృతి

**ఎస్సై పోచంపల్లి సతీష్**

**చిట్యాల: ఆగస్టు 25(వుదయం ప్రతినిధి)**



చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్యాస్ గోదాం సమీపంలో విద్యుత్ తీగలు లాగే పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహారాష్ట్రకు చెందిన ఓ కార్మికుడు మృతి చెందినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహారాష్ట్ర, చంద్రాపూర్ జిల్లా, గోందు పిప్రి మండలం, నందవర్ధన్ గ్రామానికి చెందిన తాత్మేశ్వర్ పత్రోజీ (మృతుడు), అతని సోదరుడు సచిన్ పత్రోజీ మరికొంత మందితో కలిసి గత ఎనిమిది సంవత్సరాలుగా తిప్పారపు ప్రశాంత్ (ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, మొగుళ్ళపల్లి) వద్ద విద్యుత్ స్తంభాలపై వైర్లు లాగే పనులు చేస్తున్నారు అని ఈ క్రమంలో 25-08-2026 ఉదయం చిట్యాల గ్యాస్ గోదాం సైట్ వద్ద విద్యుత్ స్తంభంపై ఎక్కి వైరు కట్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు ఆ వైరు పక్కనే ఉన్న రన్నింగ్ విద్యుత్ లైన్‌కు తగిలింది. దీంతో తీవ్రమైన కరెంట్ షాక్ తగలడంతో తాత్మేశ్వర్ స్తంభంపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు అని గమనించిన తోటి కార్మికులు వెంటనే ఆటోలో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు అని తెలిపారు మృతుని సోదరుడు సచిన్ పత్రోజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సాధారణమైన విషయం

**కేయూ రిజిస్ట్రార్!**

**సుబేదారి, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**



ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమైన విషయమని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అన్నారు. సుబేదారిలోని పీజీ కళాశాల గ్రంథాలయంలో బుక్ కీపర్‌గా పనిచేస్తున్న ఈ. పాణి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించిన పాణి సేవలను ఆయన అభినందించారు. పదవీ విరమణ అనంతరం పాణి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, బోధనేతర ఉద్యోగ సంఘం నాయకులు, రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పాణిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.

## జితేందర్‌కు ఇస్రో అవార్డు!

**కాజీపేట, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**



హైదరాబాద్‌లోని జి.పి. బిర్లా ఆర్కియాలజీ, ఆస్ట్రానామికల్, సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ జితేందర్ మూడవ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మంగళవారం డాక్టర్ జితేందర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీలో బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని, అధ్యాపకుల ప్రతిభ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ సీ ఆధ్వర్యంలో రోళ్లకల్ లో వైద్య శిబిరం



**పల్లె దవాఖాన డాక్టర్. రామ**

**పర్వతగిరి , ఆగస్టు 25 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రోళ్లకల్ చెరువు ముందు తండాలో వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు 69 మంది వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందచేసారు. అదే విధంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, శుభ్రమైన ఆహారం మరియు నీటిని తీసుకోవడం, అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ శిబిరాలలో గ్రామ సర్పంచ్ దేవి – మంగ్య నాయక్ , ఉప సర్పంచ్ బాల్లె రాజు గ్రామ కార్యదర్శి వాణి స్థానిక పల్లె దవాఖాన , డాక్టర్ .కే .రమ, డాక్టర్.సుమలత ,ఏఎన్ఎం సామ్రాజ్యం , సుమలత , ఆశ వర్కర్స్ వసంత వార్డు మెంబర్ అనిల్ ,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మొక్క -ప్రతి ఒక్కరి బాధ్యత



**నల్లబెల్లి సర్పంచ్ అనిత శ్రీకాంత్**

**వర్ధన్నపేట ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**

మండలం నల్లబెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణంలోనే కాకుండా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనిత మాట్లాడుతూ – చెట్లు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క చొప్పున నాటాల్సిన బాధ్యత ఉందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశామని, వాటిని నాటి సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ ప్రగతికి చెట్లు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు.యువకులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు విధిగా మొక్కలు నాటేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, వార్డు సభ్యులు గోలి సుధాకర్, బిర్రు సవితా, చంద్రయ్య, మహమ్మద్ జమీలాభి, అబుబాకర్, ప్రశాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, V.O.A లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ జంప్ రన్నింగ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన మహాదేవపూర్ విద్యార్థులు

**పీడీ పూర్ణిమ కృషి కి అభినందనలు**

**మహాదేవపూర్: ఆగస్టు 25(వుదయం ప్రతినిధి)**



మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు ఈనెల 22వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రభంజనం సృష్టించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు,600 మీ. రన్నింగ్ లో పెద్ది మధులత గోల్డ్, మెడల్,లాంగ్ జంప్ లో కుదుముల అనిత,గోల్డ్ మెడల్ సాధించినట్లు అదేకా ట్రైయాత్లాన్ సి, మాడిగా స్నిగ్ధ లో 60 మీ. రన్నింగ్, లో మాడిగా అక్షిత,సిల్వర్ 1000 మీ. రన్నింగ్ లో తుంగల రాహుల్, సిల్వర్ మెడల్ సాధించినట్లు 60 మీ. రన్నింగ్ పెద్ది స్నేహ బ్రాంజ్, కిడ్స్ జావెలిన్ బంధం సందీప్ బ్రాంజ్ లు సాధించినట్లు పేర్కొన్నారు లాంగ్ జంప్ మరియు రన్నింగ్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించిన కుదుముల అనిత, పెద్ది మధులత ఈనెల 26, 27 తేదీలలో హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో జరగబోయే 12వ తెలంగాణ జూనియర్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు మెళకువలు నేర్పుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆడిస్తున్న పీడీ గురుసింగ పూర్ణిమ ను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అగ్రకులాల పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలి

**మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు**

**రాయపర్తి ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు సకల రంగాలలో వాటా సాధించినప్పుడే మాజీ పార్లమెంటేరియన్, మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ ఆశయం నెరవేరుతుందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు.రాయపర్తి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు గజవెల్లి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లా ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బీపీ మండల్ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వన్నాల శ్రీరాములు, గజవెల్లి ప్రసాద్, పుల్లా ఎల్లాగౌడ్ లు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన బీపీ మండల్ 1979 జనవరి 1న ఏర్పాటు చేసిన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు చైర్మన్ గా వ్యవహరించి, 1980 డిసెంబర్ 31న తన చారిత్రాత్మక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేశారన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను పట్టించుకోకుండా మూలన పడేసిందని విమర్శించారు.అప్పటివరకు కేవలం 5 శాతం మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు అందుతుండగా, అగ్రకులాల తీవ్ర ఆందోళనల మధ్య 1990లో మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో మండల్ కమిషన్ సిఫారసుల ఆధారంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసిందన్నారు. ఇందిరా సాహ్ని కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు తర్వాత 1992 నుంచి మాత్రమే ఆ రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని గుర్తు చేశారు.మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేసిన కారణంగానే నాటి అగ్రకుల పార్టీలన్నీ ఏకమై వీపీ సింగ్ ప్రభుత్వాన్ని కూల్చివేశాయని ఆరోపించారు. నేటికీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, ఉద్యోగాలు, రిజర్వేషన్లు బీసీలకు దక్కకుండా అగ్రకుల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ పార్టీ లోపాయికారీగా అనిల్ మిశ్రాకు మద్దతు ఇస్తూ, ఆయన మొదలుపెట్టిన యాంటీ రిజర్వేషన్ ఉద్యమాన్ని మళ్లీ తెరపైకి తెస్తోందని ఆరోపించారు. అన్ని అగ్రకుల పార్టీలలో ఉన్న బీసీలంతా మేల్కొని ఏకం కావాలని, అన్ని రంగాల్లో బీసీల వాటా సాధన కోసం బీసీ హక్కుల సాధన సమితి నిర్మించబోయే బలమైన ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, సలహాదారు ఎనగందుల శ్యాంసుందర్, మండల కోశాధికారి పాము మనోహర్, ఉపాధ్యక్షులు సదా శ్రీనివాస్, దేశబోయిన ఉపేందర్, వీరబ్రహ్మం, కృష్ణ, శ్రీను, పట్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

**మండల అభివృద్ధి అధికారి**
**వనపర్తి అద్వైత**

**ఖానాపురం, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం చెట్లు ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత మండల ప్రజలకు తెలిపారు.వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలంలోని 21 గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద మొక్కలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్‌పర్సన్ పల్లె శ్రీనివాస్, తహసిల్దార్ నంగునూరి రమేష్, సొసైటీ సీఈవో ఆంజనేయులు, మండల స్పెషల్ ఆఫీసర్ డీటీడీఓ నారాయణ రెడ్డి,డీఎల్‌పీఓ రాజీవ్ తో కలిసి ఎంపీడీవో మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను బతికించడమే ప్రతి ఒక్కరి బాధ్యత లక్ష్యమని తెలుపుతూ, మానవ మనుగడు మొక్కల జీవనాధారం అన్నారు, మండలంలోని అన్ని గ్రామాలలోని పచ్చదనాన్ని పెంపొందించడం పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూ ఎల్‌నినో వంటి సహజ వాతావరణ విపత్తుల ప్రభావాన్ని తగ్గించడంలో భాగంగా వనమహోత్సవాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్ కుమార్ రాజ్, సర్పంచులు మద్రాజ్ వెంకన్న, దాసరి రమేష్, దానసరి సురేష్, గొంది సుజాతనాగేశ్వర్ రావు, బాదావత్ జ్యోతి బాలకిషన్, లకావత్ వసంత ప్రవీణ్, పెసరు రాణి, కుస విమల లింగమూర్తి, ఎలగందుల రాజు, జాటోత్ వినోద్ కుమార్, పిండి అనుషకుమార్, ఆబోతు శ్రీలతఅశోక్ యాదవ్, బోడ రమేష్, ఏఎంసీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మోడం ఎల్లగౌడ్, సొసైటీ పర్సన్ శివరాత్రి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎన్ఎస్ యు అధ్యక్షుడు అనిల్ నాయక్, మూడు పుల్ సింగ్, నాంచారి కుమారస్వామి, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయ బృందం, అన్ని శాఖల అధికారులు, మహిళా సంఘాలు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం దర్గాలో ప్రత్యేక పూజలు

**పర్వతగిరి ,**

**ఆగష్టు 25 ( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరి మండలం ప్రముఖ యాత్ర స్థలం అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గాలో తెలంగాణ రాష్ట్ర మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కల్లెడ సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా దర్గా పూజారులు ఘనంగా సన్మానం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు షేక్ షబ్బీర్ అలీ బుర్ర యాకయ్య షేక్ ఆజాద్ దర్గా సిబ్బంది వర్ధన్నపేట నియోజకవర్గం నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 25**



తొలి బహుజన యోధుడు, గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం కమిటీ అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ.. 15వేల మంది బహుజన సైన్యంతో నాటి పాలకులపై ఎదురొడ్డి గోల్కొండ ఖిలాను ఏలిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకే దక్కిందని పేర్కొన్నారు.విగ్రహం కమిటీ ప్రధాన కార్యదర్శి, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయస్ఫూర్తితో గౌడుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గౌడ సామాజిక వర్గం ఆర్థిక స్వావలంబన, సామాజిక అభ్యున్నతి, సముచిత రాజకీయ ప్రాధాన్యం కోసం ఐక్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు,కమిటీ సభ్యులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కొయ్యేడి కొమురయ్య గౌడ్, గిరగాని చంద్రమౌళి గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, నాతి సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, మొలగాని సురేష్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మద్దెల రవి గౌడ్, నాగేలి ప్రమోద్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, గందు స్వామి గౌడ్, మోకు దెబ్బ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, దుద్దే కుమారస్వామి గౌడ్, పోశాల సతీష్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, సోల్తి సాంబయ్య గౌడ్, సోల్తి సునీల్ గౌడ్, సొల్తి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మహాదేవపూర్: ఆగస్టు 25(వుదయం ప్రతినిధి):**



మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు బ్రహ్మణపల్లి గ్రామంలో మెసినేని పాపారావు మరణించగ వారి పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు తాటికొండ అంకమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు అదేక్రమంలో మహదేవపూర్ లో శౌకత్ తల్లి మరణించగ వారి పార్థీవ దేహాన్ని కి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించరు కూరతోట మహేష్ ఇటీవల మరణించగ కుటుంబాన్ని పరామర్శించి అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బాబుద్దిన్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాసరావు, ఆన్కారీ ప్రకాష్, పెండ్యాల మనోహర్, కూరతోట రాకేష్, రవీందర్రావు,పలువురు నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థి పట్ల కర్కశత్వం చూపిన ఆర్యభట్ట స్కూల్

**ఎస్సై మహేందర్ రెడ్డి**

**తొర్రూరు ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్యభట్ట స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న హిమాన్ష్ శనివారం రాత్రి, ఎలకల,మందుతాగి,ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, ఆర్యభట్టస్కూల్ ,యాజమాన్యం వార్డెన్ పై,విద్యార్థి తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, విద్యార్థి పట్ల పాఠశాల,వార్డెన్,మరియు,యాజమాన్యం,కర్కశంగా,వ్యవహరించినట్లు వచ్చిన,ఆరోపణలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం హిమాంశు వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అతని ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్రంగా విచారణజరిపి,ఘటనకుగల పూర్తి,కారణాలు, బాధ్యుల పాత్రపై ఆధారాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని,ఎస్సై. మహేందర్ రెడ్డి తెలిపారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి**

**రాయపర్తి ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**



రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గారే సహేంద్ర భిక్షపతి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో 100 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా గారే సహేంద్ర భిక్షపతి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలే మనకు ప్రాణవాయువును అందిస్తాయని, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని తెలిపారు.విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కల పెంపకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ , డి ఎల్ పి ఓ, మండల అభివృద్ధి అధికారి పాక శ్రీనివాస్, ఎంపీ ఓ కూచన ప్రకాష్, ఏపీఓ కుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, సతీష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ తో పాటు ప్రజా ప్రతినిధులను కలసి వినతిపత్రం అందించిన ఎన్ హెచ్ఎం నాయకులు

**ధర్మసాగర్ ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**





ఈరోజు ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్, వేతన సవరణ, వార్షిక ఇంక్రిమెంట్లు, లోయల్టీ బోనస్ కోసం తదుపరి కార్యాచరణ ఆగస్టు 11న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఎన్ హెచ్ ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత మహాధర్నా అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను సమీక్షించి, ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల హక్కుల సాధన కోసం తదుపరి కార్యాచరణపై రాష్ట్ర కమిటీ నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మహేందర్ రావు పుట్ట, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. రుక్మద్దీన్, ట్రెజరర్ & సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మొగిలి నరేష్, నెహ్రూ నాయక్ డిపిఓ యాదాద్రి జిల్లా తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆగస్టు 11న నిర్వహించిన శాంతియుత మహాధర్నా ఎన్ హెచ్ ఎం జేఏసీ పోరాటంలో ఒక ముఖ్యమైన దశ మాత్రమే అని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహేందర్ రావు పుట్ట తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ఖానాపురం ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి):**

అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వము స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మంగళవారిపేట సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు తెలిపారు. మండలంలోని మంగళవారిపేట ఉమ్మడి గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ గొంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాదావత్ జ్యోతిబాలకిషన్, లకావత్ వసంత ప్రవీణ్, ఉప సర్పంచ్ భూషబోయిన రాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి యుగంధర్, వార్డు సభ్యుడు గొంది నరసయ్య, రేషన్ షాప్ డీలర్లు, గ్రామస్తులు సిబ్బంది కారాబారు పోసాని ఐలుమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## వన సంరక్షణ – మన అందరి బాధ్యత

- **రోళ్లకల్ శివాలయం లో ఘనంగా వన మహోత్సవంలో మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ లునవత్ మంగ్య నాయక్**

**పర్వతగిరి ఆగష్టు 25(వుదయం ప్రతినిధి):**



పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శివాలయం స్థలం దగ్గర టేకు మొక్కలు, వివిధ రకాల మొక్కలను గ్రామ సర్పంచ్ లునవత్ దేవి – మంగ్య నాయక్ నాటారు. సర్పంచ్ దేవి – మంగ్య నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవి మంగ్యనాయక్ , ఉప సర్పంచ్ ప్రశాంత్ , కార్యదర్శి సుమన్ నాయక్ , వార్డ్ మెంబెర్స్ సుందర్, భద్రు, అనిల్, దేవి,రమేష్,అంగన్వాడీటీచర్స్ కరిమిళ్ల పద్మ , మూడు కల్పన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు.

## 30న రక్తదాన శిబిరం

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 25**



ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో ఆర్యవైశ్య మహాసభ వరంగల్ రాష్ట్ర యువజన సంఘం, వరంగల్ జిల్లా యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 30వ తేదీన భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. వరంగల్ నగరంలోని శాంతినగర్ రైల్వే గేట్ సమీపంలోని ఆర్యవైశ్య భవన్లో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్వచ్ఛంద రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, అవసరమైన వారికి రక్తం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నాగేందర్, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా, సుద్దాల రమేష్ గుప్తా, గార్లపాటి సంతోష్ గుప్తా, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు యాద రవికుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి అనంతుల వేణుగోపాల్ గుప్తా, కోశాధికారి ఓలం శంకర్ గోపాల్ గుప్తా, రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి జూలూరి వినయ్ కుమార్ గుప్తా, నాగమల్ల సుమన్ గుప్తా, దివెల శ్రీనివాస్ గుప్తా, పాలారపు ఫనిష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**మహాదేవపూర్:**

**ఆగస్టు 25(వుదయం ప్రతినిధి):**

మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో సర్పంచ్ లు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు మంగళవారం మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సరిత ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. బేగ్లూర్ గ్రామంలో సర్పంచ్ ఆకుల రాజయ్య గ్రామంలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే రేషన్ సౌకర్యాలను మరింత సులభంగా పొందే పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమలలో ఉపసర్పంచ్ లు సదానందం చారి, లచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు స్వాతి, దామోదర్, రేషన్ డీలర్ రవి, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సల్మాన్ ఖాన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

**మహాదేవపూర్, ఆగస్టు 25(వుదయం ప్రతినిధి):**



మహాదేవపూర్ మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండీ సల్మాన్ ఖాన్ అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం సల్మాన్ ఖాన్ పార్థివ దేహానికి గులాబీ కండువా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్ట మధుకర్ శైలజ దంపతులు, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ దంపతులు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమ యాత్రలో పాల్గొని పాడెను మోసి తన ఆత్మీయతను చాటుకున్నారు సల్మాన్ ఖాన్ మరణం బీఆర్ఎస్ పార్టీకి, మహాదేవపూర్ ప్రాంతానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపతిబాబు, లింగపల్లి శ్రీనివాస్ రావు, మనోహర్, ఆన్కారి ప్రకాష్, ఆన్కారి ప్రభాకర్,కేదారి గీత తోపాటు భారీ సంఖ్య లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

**నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సి ఐ ఆర్ నరేష్ రెడ్డి**

**నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 25**

వివిధ కేసుల్లో పట్టుబడి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, నర్సంపేట పరిధిలో ఉన్న వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 27, 2026 (గురువారం) నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న వ్యక్తులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో ఉదయం 9 గంటలకు నర్సంపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు హాజరు కావాలని అధికారులు సూచించారు. ఆసక్తి ఉన్న వారు నిర్ణీత సమయానికి హాజరై వేలం ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

## నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో మోసాలు!

**అంతర్ జిల్లా సైబర్ నేరస్థుడి అరెస్ట్**

**వరంగల్ క్రైం, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**

నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో హాస్టల్ యజమానులను బురిడీ కొట్టిస్తున్న అంతర్‌జిల్లా సైబర్ మోసగాడు మహమ్మద్ షబ్బీర్ (44)ను హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రముఖ ఐటీ కంపెనీ ప్రతినిధిగా నమ్మించి, దాదాపు 23 కేసులు మరియు 6 సైబర్ ఫిర్యాదుల్లో మొత్తం రూ.36.99 లక్షల మోసానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. హాస్టల్ బోర్డులపై ఉన్న నంబర్లను సేకరించి, ప్రముఖ కంపెనీల్లో క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని బాధితులను నమ్మించేవాడు. అగ్రిమెంట్, రిజిస్ట్రేషన్, సామాగ్రి ఖర్చుల పేరుతో డబ్బులు తన/ఇతరుల UPI, బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకున్నాక ఫోన్ స్విచ్ ఆఫ్ చేసేవాడు. వసూలు చేసిన సొమ్మును వ్యక్తిగత అవసరాలతో పాటు ఆన్‌లైన్ గేమింగ్‌లో కోల్పోయినట్లు దర్యాప్తులో తేలింది.

రూ.36,99,000/-హోల్డ్ చేసిన సొమ్ము రూ.13,09,087 , 3 మొబైల్ ఫోన్లు, 3 సిమ్ కార్డులు, 2 బ్యాంకు పాస్‌బుక్స్, 2 ఏటీఎం కార్డులు, చెక్‌బుక్, డైరీ. హన్మకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ బృందం ఈ దర్యాప్తును విజయవంతంగా పూర్తి చేసింది. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యాపార అవకాశాలు, కాంట్రాక్టుల పేరుతో డబ్బులు అడిగితే నమ్మవద్దని వరంగల్ పోలీస్ కమిషనరేట్ హెచ్చరించింది. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నీట్ పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు
- జగిత్యాల జిల్లాలో జేఎన్‌టీయూ కొండగట్టులో పరీక్షా కేంద్రం...
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

**జగిత్యాల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**




ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు వర్షాభావ పరిస్థితులు నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లు పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు పరీక్షా కేంద్రాల్లో తాగునీరు మరుగుదొడ్లు పారిశుద్ధ్యం విద్యుత్ జనరేటర్ బ్యాకప్ వెలుతురు వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు అభ్యర్థుల గుర్తింపు తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు ఏఐ గ్లాసెస్ స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు ప్రశ్నాపత్రాల భద్రత గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు ఆధ్యాత్మిక చారిత్రక వారసత్వ ఎకో టూరిజం హస్తకళలు జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు పర్యాటక ప్రాంతాల్లో రహదారులు పార్కింగ్ తాగునీరు మరుగుదొడ్లు విద్యుత్ శుభ్రత సూచిక బోర్డులు ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ బాధ్యతలు కాలపరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు స్థానిక కళలు హస్తకళలు స్థానిక ఆహారం సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని హోమ్‌స్టేలు స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు సాగునీరు తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో నీట్ పీజీ పరీక్ష నిర్వహణకు జేఎన్‌టీయూ కొండగట్టులో 2 పరీక్షా కేంద్రములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కేంద్రంలో మొత్తం 100 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్**

**పెద్దపల్లి, ఆగస్టు-25 (వుదయం ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్స్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను,కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలు చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యావంతులైన మైనారిటీ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులే ప్రస్తుతం కూడా పనిచేస్తున్నప్పటికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు వేగం గణనీయంగా పెరిగిందన్నారు. గతంలో పెద్దపల్లి జిల్లాలో కేవలం 200 కుట్టు మిషన్లు మాత్రమే పంపిణీ చేయగా, పెద్దపల్లి పట్టణంలో 70 మిషన్లు మాత్రమే పంపిణీ చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఒక్క రోజులోనే 600 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. రాఘవాపూర్ గ్రామంలో మైనారిటీల శ్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించామని చెప్పారు. పెద్దపల్లి పట్టణంలో కూడా మైనారిటీల శ్మశానవాటిక కోసం 8 గుంటల విలువైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పెద్దపల్లిలో షాదీఖానా నిర్మాణానికి కూడా స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, మైనారిటీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మైనారిటీ మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మృతి కేసు ఛేదనలో కీలక ఆధారాలు అందించిన తిమ్మాపూర్ గ్రామస్తులకు ఎస్పీ అభినందనలు

- కేసు ఛేదనలో కీలకంగా మారిన బైక్‌కు సంబంధించిన ఫోటో ఆధారాలను పోలీసులకు అందించిన గ్రామస్తులు...
- దోమల రవి దోమల గంగాధర్ లను అభినందించి బహుమతి అందజేత
- జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్

**జగిత్యాల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



తిమ్మాపూర్ గ్రామ శివారులో జరిగిన వృద్ధురాలి మృతి కేసును జగిత్యాల రూరల్ పోలీసులు కేవలం 4 గంటల వ్యవధిలో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు ఇట్టి కేసు దర్యాప్తులో కీలకమైన ఆధారాలను పోలీసులకు అందించి సహకరించిన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దోమల రవి దోమల గంగాధర్ లను జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు వారి సేవలను గుర్తించి ఇద్దరికీ బహుమతులు అందజేశారు ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల ఛేదనలో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు గ్రామాల్లో లేదా పరిసర ప్రాంతాల్లో ఏదైనా నేరం జరిగినా అనుమానాస్పద సంఘటనలు గమనించినా లేదా నేరానికి సంబంధించిన సమాచారం తెలిసినా ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు నిందితుడిని అరెస్ట్ చేసిన జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ ఎస్ఐ ఉమాసాగర్ సిబ్బంది.ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీ పురుషోత్తం రెడ్డి జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ పాల్గొన్నారు

## బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేసేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్ది 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు వర్షాభావ పరిస్థితులు, నీట్–పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.యాదాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, కల్వకుర్తి, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంనగర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, పాఖల్, మణుగూరు, కవాల్, ఏటూరునాగారం, వేదురుకొండ, నాగార్జునసాగర్, మహబూబ్‌నగర్, నార్సాపూర్, చేర్యాల తదితర ప్రాంతాలతో పాటు బుద్ధ వాటర్ ట్రెయిల్ సర్క్యూట్, బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్ర పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డి.సి.పి. రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, డి.వై.ఎస్.ఓ.సురేష్ ,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయిలో 'బ్రాండ్ తెలంగాణ'

**పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. సీఎస్ సంజయ్ జాజు**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**



తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్ది 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధితోపాటు నీట్–పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, వర్షాభావ పరిస్థితులపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు,రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంనగర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలతో పాటు బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్ర పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దాలని సూచించారు,పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, సూచిక బోర్డులు తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ తెలిపారు. సెప్టెంబరు చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, గత వానాకాలంలో 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాల అడ్డుకట్టకే డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా పటిష్టంగా తీర్చిదిద్దడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందించాలనే లక్ష్యంతో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న నకిలీ డూప్లికేట్ రేషన్ కార్డులను తొలగించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే చేరేలా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు ధర్మపురి నియోజకవర్గంలో మొత్తం 80,873 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని గొల్లపల్లి మండలంలోని 34 రేషన్ షాపుల పరిధిలో 15,185 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్ ఉంటుందని దానిని స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను డిజిటల్ విధానంలో తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే యాప్ ద్వారానే నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు సూదన్ డీఎస్ఓ జితేందర్ రెడ్డి ఎంఆర్ఓ మాజీద్ ఏఎంసీ చైర్మన్ సంతోష్ వైస్ చైర్మన్ స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు రేషన్ డీలర్లు లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

**వేములవాడ, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి ) :**

మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వేములవాడ డీఎస్పీ ఏ. శ్రీనివాసులు సూచించారు. పండుగ సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులతో మంగళవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు,డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరప్రసాద్, ఎస్సై రాహుల్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోదరభావంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని సూచించారు,పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు,మత పెద్దలు, ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.



## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**కోరుట్ల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ వసంత తిరుమల అధ్యక్షతన నిర్వహించారు ఇట్టి సమావేశంలో కౌన్సిల్ ముందుంచిన 8 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు ఇట్టి సమావేశంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని వార్డుల వార్డు సభ్యులందరూ కోరారు అనంతరం చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులందరూ ప్రస్తుత వర్షాకాల దృష్ట్యా అన్ని వార్డులలో మురికి కాలువల శుభ్రం చేయాలని పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర వైస్ చైర్మన్ మహమ్మద్ షహీద్ అన్ని వార్డుల కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు డివై ఈఈ మేనేజర్ టీపీఓ ఏఈ జేఏఓ ఆర్ఓ ఎస్ఐ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## అంగనవాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాం ల పంపిణీ

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్**

**కోరుట్ల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ 26వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు నూతన యూనిఫాంల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ హాజరై అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు నూతన ఉచిత యూనిఫాం లను అన్నం లావణ్య అనిల్ ల చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తోందన్నారు. అందులో భాగంగానే నేడు ఉచితంగా నూతన యూనిఫాం ల పంపిణీ చేపట్టడం జరిగిందని తెలిపారు కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు ఉచిత విద్యా సామగ్రి దుస్తులను అందిస్తున్నందున తల్లిదండ్రులందరూ ఈ సదవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వాణి శారద విద్యార్థులు చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఖండాంతరాల్లో ఒగ్గు కథ వైభవం



- అమెరికా వేదికపై తెలంగాణ జానపద కళా ప్రదర్శన
- మిద్దె పరుశరాములు, వినీత్‌కు ఘన సన్మానం

**వేములవాడ, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గు కథను అమెరికాలోని ఓక్లాండ్ వేదికపై అద్భుతంగా ప్రదర్శించి స్వగ్రామానికి తిరిగొచ్చిన కళాకారులు మిద్దె పరుశరాములు, వినీత్‌లను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ.. ఒగ్గు కళారంగానికి మిద్దె రాములు కుటుంబం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తరతరాలుగా ఒగ్గు కళను కాపాడుకుంటూ తెలంగాణ జానపద సంస్కృతిని ఖండాంతరాలకు చాటిచెప్పడం అభినందనీయమన్నారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి జన్మించిన హనుమాజీపేటలోనే ఒగ్గు కథా సామ్రాట్ మిద్దె రాములు జన్మించడం విశేషమని పేర్కొన్నారు. తన కళతో ఒగ్గు కథకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. మిద్దె రాములు వారసత్వాన్ని అందిపుచ్చుకుని ఆయన మనవడు వినీత్ మూడో తరానికి ప్రతినిధిగా ఒగ్గు కళలో రాణించడం గర్వకారణమని పుల్కం రాజు అన్నారు. అమెరికా వేదికపై తెలంగాణ మట్టి వాసనను, జానపద కళా వైభవాన్ని ప్రదర్శించి వేములవాడ ప్రాంత కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మిద్దె రాములు కుటుంబ వారసులు కళారంగంలో మరిన్ని శిఖరాలు అధిరోహించి ప్రాంతానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుం మధు, కౌన్సిలర్లు, ఎలా శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, సాగరం వెంకటస్వామి, చిలుక రమేష్, సిరిగిరి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి నాగుల రవి, నాగుల విష్ణు ప్రసాద్, సయ్యద్ సాబీర్, అక్కనపల్లి నరేష్,కాసారపు తిరుపతి, అత్తాహుర్ రహమాన్, బోద్దు లక్ష్మణ్ కళాభిమానులు పాల్గొని కళాకారులను అభినందించారు.

## మోడల్ స్కూల్ లో రక్షా బంధన్ వేడుకలు

**కోరుట్ల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



భారతీయ జనతా యువ మోర్చా కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మోడల్ స్కూల్ లో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులందరికి రాఖీలు కట్టించారు అలాగే రాఖీ పండగ యొక్క విశిష్టతను తెలియజేశారు అలాగే నీకు నేను రక్షా నాకు నువ్వు రక్షా మనిద్దరం దేశానికి రక్షా అని తెలియజేశారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు ఆరె శివకుమార్ భారతీయ జనతా యువ మోర్చా జిల్లా నాయకులు కాసోజి ప్రతాప్ మల్యాల శ్రీకర్ తోకల వినోద్ ముంజ వెంకటేష్ సునీల్ సురేష్ రూపేష్ రాహుల్ పాల్గొన్నారు

## మొక్కలు నాటిన రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు

**పెద్దపల్లి ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలను నాటిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు . ఈ వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలను నాటే విషయంలో అలాగే మొక్కల పంపిణీ విషయంలో పలు సూచనలు సలహాలు అందించి పూర్తి స్థాయిలో మొక్కల సంరక్షణ చేసి వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు ఆదేశించారు. అలాగే మొక్కల పెంపకం మరియు వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు రికార్డు చేసుకోవాలని సూచనలు చేశారు.వచ్చే ఏడాది నాటికి సబ్బితం వాటర్ ఫాల్స్ అందరికీ అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సందర్భంగా సబ్బితం గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న బడిని మరువని సయ్యద్ సాబీర్..

**మూడు భవనాలకు రంగులేసి ఆదర్శం**

**వేములవాడ, ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి) :**

తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాల అభివృద్ధికి తనవంతు చేయూతనందిస్తూ సయ్యద్ సాబీర్ ఆదర్శంగా నిలిచారు, తిప్పాపురం ఎంపీపీఎస్ పాఠశాలలోని మూడు భవనాలకు దాతల సహకారంతో రంగులు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో దాతలు ప్రొఫెసర్ సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ సాబీర్‌ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్, పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పాఠశాల భవనాలకు రంగులు వేయించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సయ్యద్ సాబీర్ ముందుకొచ్చి సేవ చేయడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు,విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు మరింతగా సహకరించాలని కోరారు, అనంతరం సయ్యద్ సాబీర్ మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, తాను విద్యాభ్యాసం చేసిన బడికి తిరిగి సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలనే ఉద్దేశంతో మూడు భవనాలకు రంగులు వేయించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు,ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన 7వ వార్డు కౌన్సిలర్ ఎల్లా శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్‌కు సయ్యద్ సాబీర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ స్వప్న, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపాధ్యాయులు అమరేశ్వరి, పద్మ, వనిత, సామాజికవాది సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ రవీందర్‌గౌడ్, ఏ. రహమాన్, హైమద్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

